# నవభూమి హైదరాబాద్

05 జులై,2025 శనివారం|పేజిలు:11

www.epaper.navabhoomi.in




# రాజ్యాంగ పరిరక్షణే భవిష్యత్తుకు మార్గం

7

- రాజ్యాంగాన్ని నిలబెట్టుకుంటేనే మనందరికీ భవిష్యత్తు
- రాజ్యాంగం ఒక పుస్తకం కాదు అద్భుత గ్రంథం
- సామాజిక న్యాయ సూత్రం ఎజెండాగా రాష్ట్రంలో పరిపాలన
- అభివృద్ధిని జీర్ణించుకోలేక ప్రజా ప్రభుత్వంపై బీఆర్ఎస్, బిజెపి బురదజల్లే ప్రయత్నం
- రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి గడపగడపకు తీసుకువెళ్లండి
- ప్రజల కోసమే ప్రజా ప్రభుత్వం పని చేస్తుంది

**డిప్యూటీ సీఎం భట్టి**



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 4:** ఈ దేశంలో ప్రస్తుతం ఒక సైదాంతిక పోరాటం జరుగుతుంది రాజ్యాంగాన్ని రక్షించాలని కాంగ్రెస్, ఇండియా కూటమి ఒక పక్కన, రాజ్యాంగాన్ని మార్చాలని బిజెపి, ఎన్డీఏ కూటమి మరో పక్కన పోరాటం చేస్తున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం ఆయన ఎల్బీ స్టేడియంలో పిసిసి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సామాజిక న్యాయ సభలో ప్రసంగించారు. గ్రామ శాఖ అధ్యక్షులతో సాక్షాత్తు ఏఐసిసి అధ్యక్షులు నేరుగా మాట్లాడేందుకు పిసిసి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు జరిగాయని తెలిపారు. భారత రాజ్యాంగం అంటే అది కేవలం ఒక పుస్తకం కాదు కొన్ని దశాబ్దాలుగా శతాబ్దాలుగా ఈ దేశ ప్రజల ఆలోచనలు, పూజ్య బాపూజీ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, పూలే ఆలోచనలని రాజ్యాంగంలో పొందుపరిచి ప్రజల అవసరాల కోసం రూపొందించిన ఒక అద్భుత గ్రంథం భారత రాజ్యాంగం అని తెలిపారు. భారత రాజ్యాంగమే లేకపోతే ఈ దేశంలో పేదలు ,సామాన్యులు, గిరిజనులు, దళితులకు, బలహీన వర్గాలకు ఎటువంటి హక్కులు ఉండేవి కావు హక్కులు కేవలం రాజులు, రాజ్యాధికారం అనుభవించే కొద్ది మంది పెద్దలకు మాత్రమే దక్కేవి అన్నారు. అటువంటి పరిస్థితుల్లో దేశంలోని ప్రతి పౌరునికి సమాన హక్కులు, గౌరవాన్ని కల్పిస్తూ ఈ దేశ సంపద, అవకాశాలు దేశంలోని ప్రజలందరికీ సమానంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీజీ, బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన అద్భుత గ్రంథం రాజ్యాంగం అన్నారు. ఇంతటి పవిత్ర గ్రంధాన్ని అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా ముందుకు పోతున్నారు, రాజ్యాంగాన్ని నిలబెట్టుకోవడమే మనందరి భవిష్యత్తు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. భారత రాజ్యాంగానికి చిన్న ఇబ్బంది జరిగిన దేశంలోని సామాన్యులు హక్కులు కోల్పోయే పరిస్థితి ఈ దేశంలో దాపురిస్తాయి అన్నారు.

అద్భుత గ్రంథమైన రాజ్యాంగ స్పూర్తితో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్ర ప్రజల అందరి ఆశీర్వాదంతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి ఈరోజు వరకు ఆ సామాజిక న్యాయ సూత్రాన్ని అమలు చేసేందుకు అనేక రకాల సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్రంలో తీసుకువచ్చిందని డిప్యూటీ సీఎం వివరించారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామం నుంచి వచ్చిన పార్టీ నేతలు ప్రజా ప్రభుత్వం ఏడాదిన్నర కాలంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను గడపగడపకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. పది సంవత్సరాలపాటు ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన టిఆర్ఎస్ అడ్డగోలుగా దోపిడీకి పాల్పడింది, బిజెపి ఈ రాష్ట్ర ప్రజలను పట్టించుకోలేదు ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను జీర్ణించుకోలేక అవాకులు చవాకులు పేలుతున్నారని విమర్శించారు. కొన్ని లెక్కల ద్వారా ఆ రెండు పార్టీలకు సరైన సమాధానం చెప్తామన్నారు.

2 లక్షల వరకు రైతులకు రుణమాఫీ చేస్తామని ఎన్నికల ముందు ప్రకటిస్తే అపహాస్యం చేసిన వారికి బుద్ధి చెప్పేలారాష్ట్ర రైతాంగ సోదరులను రుణ విముక్తులను చేసేందుకు అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే రెండు లక్షల రుణమాఫీ కింద 69 లక్షల రైతు కుటుంబాల పక్షాన 21,832 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకర్లకు చెల్లించిందని తెలిపారు. రైతు భరోసా కింద అన్నదాతలకు పెట్టుబడి సాయం కోసం కేవలం తొమ్మిది రోజుల్లో 9,000 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేశాం అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. సన్నధాన్యం సాగు చేసే రైతులకు ప్రోత్సాహకంగా క్వింటాకు 500 చొప్పున బోనస్ చెల్లించాం, రైతుల ఖాతాలో డబ్బులు వేశామని తెలిపారు.రాష్ట్రంలోని 42 లక్షల మంది రైతాంగ సోదరులకు ఇన్సూరెన్స్ కోసం రైతుల పక్షాన ప్రభుత్వమే 2,181 కోట్లు చెల్లించిందని తెలిపారు.

అకాల వర్షాలతో పంట నష్టం జరిగితే పది సంవత్సరాలపాటు పరిపాలించిన టిఆర్ఎస్ నేతలు పట్టించుకోలేదు కానీ ప్రజా ప్రభుత్వం రాగానే 260 కోట్లు విడుదల చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అన్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తు కాంగ్రెస్ ప్రభుత్వమే తీసుకువచ్చింది

# జూబ్లీహిల్స్ ఎన్నికపై దృష్టి పెట్టాలి

- పార్టీ పదవులను లైట్‌గా తీసుకోకూడదు, నేతలకు గుర్తింపు, గౌరవానికి అవే బేస్
- ఉప ఎన్నికలో బీఆర్ఎస్, బీజేపీ, మిగిలిన శక్తులపై విజయానికి సమగ్ర వ్యూహం అవసరం
- రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్ పునర్విభజనలో యువతకు అవకాశం, ఇప్పటి నుంచే కృషి చేయాలి
- తెలంగాణలో వచ్చే పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వానికే, సీఎం ధీమా

**సీఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 4:** జూబ్లీహిల్స్ ఎన్నికపై దృష్టి పెట్టాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఉప ఎన్నికలో మూడు పార్టీలు కలిసి బరిలోకి దిగుతాయని చెప్పుకొచ్చారు. ఉప ఎన్నికను సమర్థవంతంగా ఎదుర్కోవాలని దిశానిర్దేశం చేశారు. ఇవాళ(శుక్రవారం) గాంధీభవన్‌లో టీపీసీసీ విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఇన్‌చార్జీ మంత్రులు ప్రతి అంశాన్నీ సీరియస్‌గా తీసుకోవాలని ముఖ్యమంత్రి మార్గనిర్దేశం చేశారు. క్రమశిక్షణ విషయంలో సీరియస్‌గా ఉండాలని ఆదేశించారు. కాంగ్రెస్ పార్టీ పదవులు వెంటనే భర్తీ చేయాలన్నారు. పార్టీ కమిటీల్లో అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. క్రమశిక్షణ విషయంలో సీరియస్‌గా ఉండాలని హుకుం జారీ చేశారు. పార్టీ పదవులు భర్తీ చేయడంలో టీపీసీసీ చీఫ్ ఎందుకు జాప్యం చేస్తున్నారని ప్రశ్నించారు. లోకల్ బాడీ ఎన్నికల్లో నేషనల్ నరేటివ్ బిల్డప్ చేసుకోవాలని సూచించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఇచ్చేందుకు సాధ్యమైనంత వరకు ప్రయత్నం చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. దేశంలోనే అన్నిరాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శంగా నిలుస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. కేంద్రప్రభుత్వం మెడలు వంచి జనగణనలో కులగణన చేసేలా చేయడంలో మనం విజయం సాధించామని వ్యాఖ్యానించారు. విద్య, ఉద్యోగ, ఉపాధి కల్పనలో మనం చాలా విజయాలు సాధించామని చెప్పుకొచ్చారు. తాను టీపీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో 45 లక్షల మందితో క్రియాశీలక సభ్యత్వం చేయించానని గుర్తుచేశారు. యూత్ కాంగ్రెస్, , పార్టీ జిల్లా అధ్యక్షుల్లో చాలా మందికి కాంగ్రెస్ ప్రభుత్వంలో



పదవులు వరించాయని స్పష్టం చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. పార్టీ పదవులను క్యాజువల్‌గా తీసుకోవద్దని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. పార్టీ పదవులతోనే నేతలకు గుర్తింపు, గౌరవమని ఉద్ఘాటించారు. రాజకీయాల్లో నేతల ఎదుగుదలకు ఇది చాలా ఉపయోగపడుతుందని చెప్పుకొచ్చారు. రాబోయే రోజుల్లో అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లు పెరగబోతున్నాయని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్లు, జమిలి ఎన్నికలు ప్రభావితం చేయబోతున్నాయని చెప్పుకొచ్చారు. నూతన నాయకత్వానికి 2029 ఎన్నికలు వేదిక కావాలని సూచించారు. మీరు నాయకులుగా ఎదగాలంటే ఇప్పటి నుంచే కష్టపడాలని మార్గనిర్దేశం చేశారు. గ్రామాలకు వెళ్లి క్షేత్రస్థాయిలో పర్యటించి సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. మన ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. మనందరం కలిసికట్టుగా ఈరోజు నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకుని కష్టపడి మళ్లీ రెండోసారి కాంగ్రెస్‌ని అధికారంలోకి తీసుకురావాలని సూచించారు. తెలంగాణలో వచ్చే పదేళ్లు కాంగ్రెస్‌దే అధికారమని ధీమా వ్యక్తం చేశారు. సుదీర్ఘ కాలం ప్రజాప్రతినిధిగా ఎన్నికైన అరుదైన ఘనత మల్లికార్జున ఖర్గేదని కొనియాడారు. ఖర్గేని నేతలు స్ఫూర్తిగా తీసుకుని ముందుకెళ్లాలని సూచించారు. పార్టీ పదవితోనే అందరికీ గౌరవం, గుర్తింపు వస్తాయని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# కమిషనర్ వెంకట్ రెడ్డిని కలసి శుభాకాంక్షలు తెలిపిన నాగారం మాజీ కౌన్సిలర్లు



**దమ్మాయిగూడ, జులై 5,(నవభూమి న్యూస్):** దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ గా ఎన్. వెంకట్ రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టిన శుభ సందర్భంగా గురువారం నాగారం మున్సిపల్ పరిధిలోని మాజీ కౌన్సిలర్లు కలిసి కమిషనర్ వెంకట్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గతంలో నాగారం మున్సిపల్‌లో మేనేజర్‌గా బాధ్యతలు నిర్వహించిన విషయాలను గుర్తు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు పంగా హరిబాబు, సుర్వి శ్రీనివాస్ గౌడ్, దమ్మాయిగూడ మాజీ కౌన్సిలర్ హరిబాబు తదితరులు పాల్గొన్నారు

# 12వ తరగతి వరకు ప్రతి విద్యార్థికి ప్రభుత్వమే ఉచిత విద్య అందించాలి

## జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ




**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 4:** ప్రతి విద్యార్థికి ప్రభుత్వమే కనీసం పన్నెండో తరగతి వరకు నాణ్యతమై ఉచిత విద్య అందించాలని జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ బాధ్యత తీసుకునేలా ప్రజల నుంచి డిమాండ్ రావాలని ఆయన కోరారు. నాణ్యమైన ప్రభుత్వ విద్య, ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ అనే అంశంపై ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ శాఖ శుక్రవారం హైదరాబాద్లోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో కేఎస్ఆర్ గౌడ అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సమావేశంలో ఆప్ నాయకులు దిడ్డి సుధాకర్, బుర్ర,రాము గౌడ్, సీపీఎం నాయకుడు అబ్బాస్, ఎంవీఎఫ్ జాతీయ కన్వీనర్ ఆర్. వెంకట రెడ్డి, వివిధ సంఘాల ప్రతినిధులు మాట్లాడారు.

# సామాజిక న్యాయభేరి సభ..

## సీఎం రేవంత్ ఏమన్నారంటే

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 4:** టీపీసీసీ తలపెట్టిన సామాజిక న్యాయ సమరభేరి సభ ప్రారంభమైంది. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహిస్తున్న ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సభకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 12,500 మందికిగా పైగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, అన్ని జిల్లాల, మండల కమిటీల కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు. సుమారు సుమారు 40 వేల మంది పైగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ సభకు తరలివచ్చారు. కాగా, జై బాపూ- జై భీమ్- జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా దీన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహా మంత్రులు హాజరయ్యారు. ఈ సభలో గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ కమిటీల అధ్యక్షులకు భవిష్యత్తు కార్యాచరణపై దిశానిర్దేశం చేస్తున్నారు.

# తెలుగు తనానికి ప్రతిరూపం రోశయ్య

- తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో 92వ జయంతి వేడుకలు
- శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ రోశయ్య అద్భుత కీర్తిని కొనియాడి యువ నాయకులకు సందేశం
- వైశ్య సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, కార్పొరేషన్ చైర్మన్లతో సమవైక్యం







**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 4:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు రాష్ట్ర మాజీ గవర్నర్ స్వర్గీయ శ్రీ కొణిజేటి రోశయ్య 92వ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆద్వర్యంలో రవీంద్రభారతిలో జరిగిన సభలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ , రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులు, కార్పొరేషన్ చైర్మన్లు, నాయకులు, వైశ్య సంఘాల ప్రతినిధులు.

సభా వేదికపై బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ని సన్మానించిన ప్రముఖులు ఈసందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ స్వర్గీయ కొణిజేటి రోశయ్య జయంతిని అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సంతోషం. గొప్ప రాజకీయ నేతకు దక్కిన గౌరవం. ఇలాంటి మంచి నిర్ణయం తీసుకున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర మంత్రి వర్గ సభ్యులకు నా అభినందనలు తెలుపుతున్నాను. అదేవిధంగా ఈరోజు వారి విగ్రహాన్ని నెలకొల్పి ఆవిష్కరించడం ద్వారా రోశయ్య గొప్పతనాన్ని భవిష్యత్తు తరాలకు వారి తెలియజేయడం జరిగింది. బహుశా మన దేశంలో ఒక రాష్ట్ర ఆర్థికమంత్రిగా అత్యధికంగా 16 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత రోశయ్యదే. అప్పులు చేయకుండా ఉన్నంతలో బడ్జెట్‌ను సర్దుబాటు చేయడంలో రోశయ్య ది అందెవేసిన చెయ్యి. ముగ్గురు ముఖ్యమంత్రుల పరిపాలనలో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు నిధుల కొరత లేకుండా సర్దుబాటు చేసిన ఘనత రోశయ్యది నిండైన తెలుగు తనానికి ప్రతిరూపం రోశయ్య . పంచెకట్టు, భుజంపై పై పంచెతో ఆకట్టుకునే ఆహార్యం రోశయ్యది. ఇక వాక్పటిమ, వాగ్ధాటి, చతురతలో రోశయ్య తో ఇంకొకరిని పోల్చలేం. కాంగ్రెస్ ప్రభుత్వంలో గవర్నర్ గా నియామకం అయ్యి బిజేపి ప్రభుత్వంలో కూడా కొనసాగిన అరుదైన వ్యక్తులలో రోశయ్య ఒకరు. రాజకీయ విభేదాలు ఉండవచ్చు కానీ వ్యక్తిగతంగా అందరికీ ఆజాత శత్రువు రోశయ్య, రోశయ్య ది మన తెలంగాణ ప్రాంతం కాకపోయినా వారిని మనం గౌరవించడానికి కారణం మన భారతీయ సంస్కృతి, సాంప్రదాయం ప్రకారం వారి పెద్దరికానికి గౌరవం ఇవ్వడమే. రోశయ్య శాసనసభలో మాట్లాడుతుంటే స్వపక్షంతో పాటుగా విపక్షాలు కూడా ఏకాగ్రతతో వినేవాళ్ళు. యువ, నూతన శాసన సభ్యులకు రోశయ్య ప్రసంగం ఒక పుస్తకం. 2008 ఉప ఎన్నికలలో నేను మొదటిసారి శాసనసభ్యునిగా ఎన్నికై అసెంబ్లీకి వచ్చినప్పుడు సమావేశాలో రోశయ్య ప్రసంగాలను ప్రత్యేక్షంగా వినే భాగ్యం కలిగింది, వారి ప్రసంగాలకు నేను అభిమానిని. వారి నుండి నేను ఎన్నో విషయాలను నేర్చుకున్నాను. నేటి యువ రాజకీయ నాయకులు రోశయ్య ని ఆదర్శంగా తీసుకోవాలని సూచిస్తున్నాను.

# సమాచార (ఆర్‌టిఐ) కమిషనర్ అయోధ్య రెడ్డికి జర్నలిస్టుల అభినందనలు

- ఘనంగా సత్కరించిన (టియుడబ్ల్యూజె )హెచ్ 143 మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బొమ్మ అమరేందర్ యూనియన్ ప్రతినిధులు

**కాప్రా,జులై5, (నవభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ) కమిషనర్‌గా నియమితులైన యాదాద్రి జిల్లా వాస్తవ్యులు సీనియర్ జర్నలిస్టు బోరెడ్డి అయోధ్య రెడ్డిని శుక్రవారం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) హెచ్ -143 మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బొమ్మ అమరేందర్ ఆధ్వర్యంలో యూనియన్ ప్రతినిధులు జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలియజేశారు. జి హెచ్ ఎం సి కాప్రా లోని ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందజేసి,శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం జిల్లా అధ్యక్షుల బృందం అయోధ్య రెడ్డితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా గతంలో ఉప్పల్ మేడిపల్లి మండలాలకు సంబంధించిన జర్నలిస్టులకు కాచవాని సింగారంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్ల పట్టాలు మంజూరు చేసినప్పటికీ సమస్య నేటికీ పరిష్కారం కాలేదని ఈ విషయంలో జర్నలిస్టులకు న్యాయం జరిగే విధంగా చూడాలంటూ అయోధ్య రెడ్డిని జిల్లా అధ్యక్షులు బొమ్మ అమరేందర్ కోరారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు బొమ్మ అమరేందర్ మాట్లాడుతూ యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండల గ్రామంలో సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన అయోధ్య రెడ్డి గత మూడు దశాబ్దాలు గా ఉత్తమ జర్నలిస్టుగా రాణించడమే కాకుండా,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిపిఆర్వో గా



ప్రభుత్వానికి మీడియా వారధిగా అత్యుత్తమ సేవలు అందించి ఎంతో ప్రశంసలు పొంది తెలంగాణ రాష్ట్ర (ఆర్ టి ఐ) సమాచార చట్టం కమిషనర్ గా నియమితులు కావడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూ జె హెచ్-143 మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డమీది బాల్ రాజుగౌడ్ , మల్కాజ్గిరి ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు విల్సన్, గడ్డమీది గిరి గౌడ్, కాప్రా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి దొమ్మాటి కిరణ్ కుమార్, యూనియన్ ప్రతినిధులు నరేష్, శ్రీనివాస్, కృష్ణ, కుమార్, కృష్ణ యాదవ్, మేడిపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడిసాల సోమయ్య, ప్రధాన కార్యదర్శి నాగభూషణం చారి,ఆర్ నవీన్, జిఎం కిషోర్, రఘు, షామిర్ పేట్ ప్రెస్ క్లబ్ నాయకులు పాషికంటి హరిబాబు నేత, రాము, ఎండి మజీద్ తదితరులు పాల్గొన్నారు.

# వంగవీటి జయంతి సందర్భంగా ఘన నివాళులు

## కూకట్‌పల్లిలో ఘనంగా 78వ జయంతి వేడుకలు





**కూకట్‌పల్లి, జూలై 4, (నవభూమి ప్రతినిధి):** దళితుల, గిరిజనుల, మైనారిటీల హక్కుల కోసం పోరాడిన కాంగ్రెస్ ప్రజానాయకుడు వంగవీటి మోహనరంగ 78వ జయంతిని కూకట్‌పల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి వంగవీటి చిత్రపటానికి పుష్పాంజలి అర్పించి నివాళులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.వి.ఆర్, గాలి బాలాజీ, గంధం కరుణాకర్ నాయుడు, యువ నాయకుడు శివ చౌదరి, కాపు సంఘం అధ్యక్షుడు భరత్, రంగమోహన్, వెంకట నాగేశ్వరరావు, పున్నారావు, రాజా, గంధం రాజు, కొల్లి సత్యనారాయణ, కిలారి బాబు, పి.ఆర్.నాయుడు, నల్లినికాంత్, అట్లూరు దీపక్, పృథ్వి, గంధం సోదరులు తదితర నాయకులు, రంగా అభిమానులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తా: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**కుత్బుల్లాపూర్ - జూలై 4:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు, సంఘ సభ్యులు మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ను కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు.





# జీ తెలుగు సరికొత్త ధారావాహిక 'ఆటో విజయశాంతి' జూలై 7నుండి ప్రారంభం

■ సోమవారం నుంచి శుక్రవారం వరకు రాత్రి 9:30 గంటలకు!

**వరంగల్, 04 జులై (నవభూమి):** ఆసక్తికరమైన మలుపులు, అదిరిపోయే ట్విస్టతో సాగే సీరియళ్లను అందిస్తున్న జీ తెలుగు మరో ఆసక్తికరమైన అంశంతో సాగే సీరియల్ను అందించేందుకు సిద్ధమైంది. ఆకట్టుకునే కథ, కథనం ప్రేక్షకులను అలరించేందుకు జీ తెలుగు అందిస్తున్న సరికొత్త ధారావాహిక 'ఆటో విజయశాంతి'. కుటుంబ బాధ్యతలు, ప్రేమ, త్యాగం వంటి భావోద్వేగాలతో అల్లుకున్న కథతో రూపొందుతున్న 'ఆటో విజయశాంతి' జులై 7న ప్రారంభం, సోమవారం నుంచి శుక్రవారం వరకు రాత్రి 9:30 గంటలకు, మీ జీ తెలుగులో!

ఆటో విజయశాంతి సీరియల్ కథ కుటుంబ బాధ్యతలు, బంధాల చుట్టూ అల్లుకున్న కథతో రూపొందుతోంది. చెల్లెళ్లను ప్రేమగా పెంచుకునే రజినీకాంత్(అలీ రెజా) ఓ ప్రమాదంలో చనిపోవడంతో కథ మొదలవుతుంది. అన్న బాధ్యతలను నెరవేర్చేందుకు ఆటో డ్రైవర్గా మారుతుంది విజయశాంతి(వర్షిణి). అన్న చావుకి కారణమైన వాళ్లపై పగ సాధించాలనుకుంటుంది దుర్గ(సాంద్ర). అనుకోకుండా విజయశాంతి జీవితంలోకి వస్తాడు చిరంజీవి(స్వామి). తల్లిని కోల్పోయి, తండ్రి ప్రేమకు నోచుకోని చిరంజీవి, విజయశాంతి మనసు ఎలా గెలుస్తాడు? తన అన్న




చావుకి ప్రతీకారం తీర్చుకునేందుకు దుర్గ ఏం చేయబోతోంది? అనే విషయాలు తెలుసుకోవాలంటే సోమవారం నుంచి శుక్రవారం వరకు రాత్రి 9:30 గంటలకు జీ తెలుగులో ప్రసారమయ్యే ఆటో విజయశాంతి సీరియల్ని తప్పకుండా చూడండి! కుటుంబ నేపథ్యంలో రూపొందుతున్న ఈ ధారావాహికలో స్వామి, వర్షిణి ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా, అలీ రెజా, సాంద్ర, సంధ్య, రాజేష్, నిహాల్, మహర్షి రాఘవ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ప్రతిభావంతులైన నటీనటులు, ఆకట్టుకునే కథతో తెరకెక్కుతున్న ఆటో విజయశాంతి సీరియల్ జీ తెలుగు ప్రేక్షకులకు రెట్టింపు వినోదం అందించేందుకు సిద్ధమైంది. అద్భుతమైన కథాంశం, ఆసక్తికరమైన మలుపులతో సాగే ఆటో విజయశాంతి సీరియల్ మీరూ తప్పక చూడండి!

# జిల్లా కలెక్టర్ త్రిపాఠి పలు సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు సందర్శించి మౌలిక సదుపాయాలపై అవగాహన

- ■ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ పలు పాఠశాలలు, కళాశాలలు సందర్శించారు
- ■ మౌలిక సదుపాయాల కొరతపై ప్రిన్సిపల్స్ నుండి సేకరించిన వివరాలు
- ■ కళాశాలల, పాఠశాలల సదుపాయాలను మెరుగుపరచడానికి జిల్లా కలెక్టర్ చర్యలు



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 4:** సాంఘిక సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ, గిరిజన సంక్షేమ, మైనార్టీ సంక్షేమ, బాలుర ,బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలను ఆమె ప్రత్యక్షంగా సందర్శించి ఆయా పాఠశాలలు, కళాశాలలో ప్రస్తుతం ఉన్న మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. అంతేకాకుండా కావలసిన మౌలిక సదుపాయాల వివరాలను సేకరించారు . ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ ముందుగా గుండ్లపల్లి( డిండి) మండల కేంద్రంలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి మౌలిక సదుపాయాల వివరాలు కనుకున్నారు .ఆ తర్వాత చందంపేట గిరిజన బాలికల మినీ గురుకులాన్ని సందర్శించి అక్కడ కూడా వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత దేవరకొండలో ఉన్న తెలంగాణ గిరిజన బాలికల గురుకుల ప్రతిభా పాఠశాల/కళాశాల, గిరిజన బాలుర గురుకుల పాఠశాల/ కళాశాల, కొండభీమనపల్లి వద్ద ఉన్న మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల/ కళాశాల, అలాగే తెలంగాణ బీసీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, అవసరమైన మౌలికవసతులను పరిశీలించారు. ఆ తర్వాత కొండమల్లేపల్లిలో సైతం తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో,





తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో ,మహాత్మ జ్యోతిబాపూలే బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలో మౌలిక సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నల్గొండ జిల్లా కేంద్రంలో సాంఘిక సంక్షేమ బాలుర, బాలికల రెసిడెన్షియల్ పాఠశాల/ కళాశాలల్లో, బిసి గర్ల్స్ హాస్టల్, జీవీ గూడెం లో ఉన్న సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలను సందర్శించి అక్కడ ఉన్న మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు . కాగా ఆయా పాఠశాలలు, కళాశాలల్లో అవసరమైన అదనపు బ్లాకులు, విద్యార్థులకు టాయిలెట్లు, బాత్రూంలు, డ్యూయల్ డేస్కులు, తరగతి గదులు, తాగునీటి సౌకర్యం, మంచాలు,తదితర అవసరాలను అడిగి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో తాగునీటి ఓహెచ్ఎస్ఆర్ లు కావాలని, అదనంగా టాయిలెట్ బ్లాకులు కావాలని, డార్మెటరీ కావాలని ,కాంపౌండ్ వాల్, బాత్రూంలు, సోలార్ ఫెన్సింగ్, డ్యూయల్ డెస్కులు, రెసిడెన్షియల్ బ్లాక్లులు, మంచాలు కావాలని జిల్లా కలెక్టర్ తో ఆయా కళాశాలల, పాఠశాలల ప్రిన్సిపల్స్ తెలియజేశారు. జిల్లా కలెక్టర్ వెంట ఆయా పాఠశాలల/ కళాశాలల ప్రిన్సిపల్స్ తో పాటు, దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి, సంబంధిత సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల రీజినల్ కో-ఆర్డినేటర్లు ,తదితరులు ఉన్నారు.

# లక్డీకాపూల్‌లో రోశయ్య విగ్రహ ఆవిష్కరించిన ఏఐసీసీ అగ్రనేత ఖర్గే..సీఎం రేవంత్ హాజరు



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 4:** తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ లో లక్డీకాపూల్ ప్రాంతంలో సీనియర్ రాజకీయ నేత తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి డా. కిరణ్ కుమార్ రెడ్డి సన్నిహిత సహచరులు, మాజీ ముఖ్యమంత్రి రోశయ్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్ రోశయ్య కుటుంబ సభ్యులు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు

# సుపరిపాలనను జీర్ణించుకోలేక పోతున్న విపక్షాలు: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 4:** రాజ్యాంగాన్ని మార్చాలని బిజెపి కుట్రలు, రాజ్యాంగాన్ని నిలబెట్టుకుంటేనే మనందరికీ భవిష్యత్తు సామాజిక న్యాయ సూత్రం ఎజెండాగా రాష్ట్రంలో పరిపాలన అభివృద్ధిని జీర్ణించుకోలేక ప్రజా ప్రభుత్వం పై బీఆర్ఎస్, బిజెపి బురదజల్లే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి గడపగడపకు తీసుకువెళ్లండి ప్రజల కోసమే ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్న డిప్యూటీ సీఎం భట్టి.

# ఈడీ విచారణకు అల్లు అరవింద్

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 4:** ప్రముఖ సినీ నిర్మాత అల్లు అరవింద్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ప్రశ్నించారు. రామకృష్ణ ఎలక్ట్రానిక్ బ్యాంక్ స్కామ్‌లో అరవింద్‌ను మూడు గంటలపాటు విచారించి స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు. 2018-2019లో జరిగిన బ్యాంక్ స్కామ్‌లో ఈడీ విచారణను కొనసాగిస్తోంది. ఇందులో మనీలాండరింగ్ కోణం ఉందని భావించిన ఈడీ.. ఈసీఐఆర్ నమోదు చేసిన తర్వాత విచారణను చేపట్టింది. గతంలో బ్యాంక్‌కు సంబంధించి అవకతవకలు జరిగాయన్న అభియోగాలపై పూర్తిస్థాయిలో విచారణ జరుపుతోంది ఈడీ. ఇప్పటికే అల్లు అరవింద్‌ను విచారించిన అధికారులు.. బ్యాంక్ లావాదేవీలు, ఆస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వచ్చే వారం మరోసారి విచారణకు రావాలని నిర్మాతను ఈడీ అధికారులు ఆదేశించారు. 2024లో కర్నూలు, ఘజియాబాద్‌లోని వివిధ ప్రదేశాలలో సోదాలు చేసిన ఈడీ..రూ.1.45 కోట్లను సీజ్ చేసింది. నిందితులు రూ.101.48 కోట్ల రుణ నిధులను మోసపూరితంగా మళ్లించారన్న ఆరోపణలకు సంబంధించి ఈడీ దర్యాప్తు కొనసాగిస్తోంది

# కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుల సమ్మేళన సభకు భారీ

## వాహనాలతో బయలుదేరిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

- కాంగ్రెస్ గ్రామశాఖ సమ్మేళనానికి భారీ వాహనాలతో తరలివెళ్లిన
- కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొలను హనుమంత్ రెడ్డి
- కాంగ్రెస్ గ్రామ శాఖ సమ్మేళనానికి పిసిసి కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి తదితరులు
- కాంగ్రెస్ గ్రామ శాఖ సమ్మేళనంకు జనసమీకరణతో తరలివెళ్లిన కాంగ్రెస్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ - జూలై 4:(నవభూమి ప్రతినిధి)** హైదరాబాద్ లాల్ బహదూర్ స్టేడియంలో ఈ రోజు మధ్యాహ్నం 3 గంటలకు టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న గ్రామ,పట్టణ స్థాయి కాంగ్రెస్ అధ్యక్షుల సమ్మేళన భారీ బహిరంగ సభకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ముఖ్యతిథిగా విచేస్తున్న సందర్భంగా ఈ భారీ బహిరంగ సభను విజయవంతం చెయ్యడానికి లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్, కెకెఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి 40 బస్సులు, కార్లు, ద్విచక్ర వాహనాలపై 3వేల మంది కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్,బ్లాక్ అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు,అనుబంధ సంఘాలు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో బయలుదేరారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లిమ చలో ఎల్ బి స్టేడియంఈరోజు జై బాబు జై భీమ్ జై సంవిధాన్ భారీ బహిరంగ సభకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ కార్గే విచ్చేస్తున్న సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి అధ్యక్షతన లినిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి గారిలి ఆధ్వర్యంలో బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి భారీ ఎత్తున బస్సులలో బయలుదేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, డివిజన్ అధ్యక్షులు,కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.. అధ్యక్షుల సమ్మేళన సభకు భారీ ఎత్తున బయలుదేరిన కుత్బులాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ గండిమైసమ్మ చౌరస్తా లోని ఫంక్షన్ హాల్ నుండి భారీ ఎత్తున ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే గారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియం లో నిర్వహిస్తున్న సంవిధాన్ సభకు బయలుదేరిన కుత్బుల్లాపూర్ నియోజవర్గ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి గఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు.





# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అండగా మధుర చారిటబుల్ ట్రస్ట్



**ఉప్పల్ -నవభూమి:** మల్కాజిరి పార్లమెంట్ పరిధిలోని ఉప్పల్ నియోజకవర్గంలోని నాచారం వెస్లీ హై స్కూల్లో మధుర చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు చేయూత కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,మల్కాజిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్,మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి హాజరు కావడం జరిగింది.నాచారం డివిజన్ లో వెస్లీ హై స్కూల్ మధుర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్,చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు స్టడీ మెటీరియల్స్, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషకం తో పాటు, ప్రథమ శ్రేణి, ద్వితీయ శ్రేణి,తృతీయ శ్రేణి, బ్యాచ్ లను మరియు ప్లేట్లను తన చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తాను గత 26 సంవత్సరాల నుండి మధుర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకొని,పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు తన వంతు సహాయంగా నోటి పుస్తకాలు, స్టడీ మెటీరియల్స్,ప్లేట్లు, అందజేశారు.అలాగే క్రీడా సామాగ్రి మరియు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషకంతో పాటు,ప్రథమ శ్రేణి,ద్వితీయ శ్రేణి,తృతీయ శ్రేణి,బ్యాచ్ లను విద్యార్థులకు అందచేశారు.ఆర్థికంగాపై చదువులు చదవలేని విద్యార్థిని విద్యార్థులకు తమ ట్రస్టు ద్వారా సహాయ సహకారాలు,విదేశీ చదువులు చదువుకునే వారికి ప్రోత్సాహకాలు అందిస్తూ,వారి భవిష్యత్తుకు బాటలు వేయడం జరిగింది అని రాగిడి లక్ష్మారెడ్డి తెలియజేశారు,ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థిని విద్యార్థులకు సహాయ సహకారాలు అందించిన ఘనత మధుర చారిటబుల్ ట్రస్ట్ ది అని ఆయన తెలియజేశారు.రాబోవు రోజుల్లో ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లో గల ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపడతామని రాగిడి లక్ష్మారెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు సాయి జెన్ శేఖర్, మేడల మల్లికార్జున్ గౌడ్, బీఆర్ఎస్,పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వంగవీటి రంగా బాటలో యువత పయనించాలి: కుత్బుల్లాపూర్‌లో ఘనంగా జన్మదిన వేడుకలు





**కుత్బుల్లాపూర్ - జూలై 4:(నవభూమి ప్రతినిధి)** వంగవీటి మోహన రంగా జన్మదినం సందర్భంగా గాజులరామారం రోడ్డులో శ్రీకృష్ణదేవరాయ కాపు వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జరిగినటువంటి వంగవీటి మోహన రంగా జన్మదిన వేడుకల్లో పాల్గొని రంగా కు పూలదండ వేసి ఘనంగా నివాళులర్పించిన బిజెపి నాయకులు గాజుల రామారం కార్పొరేటర్ రావుల శేషగిరి, అధ్యక్షులు ఆంజనేయులు , ప్రధాన కార్యదర్శి రవికాంత్ రాంబాబు, రామకృష్ణ, పులి, రవికుమార్, నాగబాబు, నారాయణ, దుర్గ, ఆనంద్ సాయి, సోమరాజు ,గుబ్బల లక్ష్మి నారాయణ యూత్ లీడర్స్ శయన మహేష్, పాలవలస రవి కుమార్ మహేష్ కాపు సోదరులు రంగా అభిమానులు.పాల్గొన్నారు.

# అనారోగ్యంతో ఒకని మృతి: ఆర్థిక సహాయం చేసిన ఆనంద్ కృష్ణ రెడ్డి



**పటాన్ చెరు - నవభూమి ప్రతినిధి-** బొల్లారం మున్సిపాలిటీ ఎస్సీ కాలనీలో బీహార్ రాష్ట్రానికి చెందిన గోవింద్ మిశ్రా గత 20 సంవత్సరాలుగా బొల్లారంలో జీవిస్తున్నాడు. ఇతడు గురువారం అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. నిన్న రాత్రి కాలనీవాసులు కేజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డిని కలిసి బీహార్ చెందిన గోవింద్ మిశ్రా అనే కార్మికుడు చనిపోయాడు సార్ కాబట్టి ఏదైనా సహాయం చేయమని కోరగా ఆనంద్ కృష్ణారెడ్డి వెళ్లి అతని మృత దేహాన్ని చూసి ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుని ముగ్గురు పిల్లలు చూసి చలించి ఆ కుటుంబానికి అంత్యక్రియల కోసం, అలాగే మీ పిల్లలు చదువుకున్నప్పుడు ఏదైనా సాయం చేస్తా అని చెప్పడం జరిగింది. తనవంతుగా పదివేల రూపాయలు అందించారు.అనంతరం కాలనీవాసులు ఆనంద్ కృష్ణారెడ్డి తో మాట్లాడుతూ చెప్పగానే వచ్చి మీరు పేద కుటుంబాన్ని ఆదుకున్నందుకు కృతజ్ఞతలు చెప్పారు. ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఒక మనిషి కష్టాలు ఉన్నప్పుడు ఇంకో మనిషి ఆదుకోవాలని మా నాన్నగారు ఎప్పుడూ చెప్పేవారు అన్నారు. కార్మిక సోదరులందరికీ నాదొక విన్నపం దయచేసి మీకు ,మీ కుటుంబ సభ్యులకు ఇన్సూరెన్స్ ఉండాలని సూచించారు. చనిపోయిన తర్వాత భార్య పిల్లలు అనాథలుగా కాకుండా ఉండేందుకు ఇన్సూరెన్స్ చేసుకొని కుటుంబానికి మేలు జరిగేలా చూడాలని అందరికి చేతులు జోడించి అభ్యర్థిస్తున్నట్లు ఆనంద్ కృష్ణారెడ్డి చెప్పారు

# అనుమానంతో ఆలిని కాటికి పంపిన కసాయి భర్త

## ■ గొంతు నులిమి హత్య మేడ్చల్‌లో దారుణ



**మేడ్చల్- జూలై 4:(నవభూమి ప్రతినిధి)** అనుమానంపెనుభూతమైంది ఏ పరిస్థితిలోనూ నీ తోడు వీడిపోను అని పెళ్లిరోజు చేసిన ప్రమాణాలకు కాలం చెల్లాయి. అనుమానంతో రోజు రోజుకు ఆలీపై కోపం, అసహనం పెరిగి, కాటికి పంపే స్థాయికి చేరుకుంది. ఇరువురి మధ్య జరిగిన ఘర్షణలో భర్త భార్యను గొంతు నులిమి హత్య చేసి, ఐదు నెలల చిన్నారికి త ల్లిని లేకుండా చేశాడు. భార్య చనిపోయిందని నిర్ధారించుకున్న ఘటనా స్థలం నుంచి భర్త పారిపోయాడు. ఈ దురాగతం మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కేఎల్ఆర్-ఎన్‌జేఆర్ నగర్‌లో జరిగింది. పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం... ఆంధ్రప్రదేశ్లోని కందుకూరు మండలం ముప్పల గ్రామానికి చెందిన రాంబాబుతో ప్రశాంతి (22) వివాహం ఏడాదిన్నర కిందట జరిగింది. ఐదు నెలల పాప ఉంది. రాంబాబు వృత్తి రీత్యా మేస్త్రీగా పని చేస్తున్నాడు. నెల రోజుల కిందట మేడ్చల్ పట్టణంలోని కేఎల్ఆర్-ఎన్‌జేఆర్ నగర్‌లో అద్దెకు ఉంటున్నారు. పెళ్లి అయిన నాటి నుంచి రాంబాబుకు ప్రశాంతిని అనుమానంతో వేధిస్తున్నాడు. ఈ విషయమై తరుచుగా ఇరువురి మధ్య గొడవలు జరుగుతుండేవి. కుటుంబ పెద్దలు ఇరువురికి నచ్చచెపుతూ వచ్చారు. పాప పుట్టిన తర్వాత అయినా రాంబాబు మారకపోతాడా అని భావించారు. అయితే అతడిలో ఏమాత్రం మార్పు రాలేదు. ఈ క్రమంలో గురువారం రాత్రి కూడా ఇరువురి మధ్య గొడవ జరిగి, రాంబాబు భర్తను గొంతు నులిమి హత్య చేశాడు. చనిపోయిందని గుర్తించాక ఐదు నెలల పాపను అక్కడే వదిలేసి పారిపోయాడు. శుక్రవారం ఉదయం బంధువులు రాంబాబుకి ఫోన్ చేయగా ఫోన్ స్విఛాప్ వచ్చింది. దీంతో వారు ఇంటికి వచ్చి చూసేసరికి ప్రశాంతి మృతి చెంది, నేలపై పడి ఉంది. ఐదు నెలల పాప పక్కన ఏడుస్తూ కనిపించింది. వెంటనే వారు పోలీసులకుసమాచారంఅందించారు.

హత్యగా నిర్ధారణ అనుమానాస్పద స్థితిలో ప్రశాంతి అనే మహిళ మృతి చెందిన సమాచారం అందుకున్న ఏసీపీ శంకర్ రెడ్డి, ఎస్ఐలతో కలిసి ఘటనా స్థలాన్ని సందర్శించాడు. అక్కడి పరిస్థితులను పరిశీలించి, ప్రశాంతిని భర్త రాంబాబు హత్య చేసినట్టు నిర్ధారించారు. ఇరువురి మధ్య జరిగిన ఘర్షణ జరిగి, ప్రశాంతిని భర్త గొంతు నులిమి హత్య చేసినట్టు తేల్చారు. ఈ సందర్భంగా ఏసీపీ శంకర్ రెడ్డి మాట్లాడుతూ కేఎల్ఆర్-ఎన్‌జేఆర్‌నగర్‌లో వివాహిత అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్టు వచ్చిన సమాచారంతో ఘటనాస్థలాన్నిసందర్శించామన్నారు. అక్కడి పరిస్థితులను పరిశీలిస్తే గురువారం ఇరువురు గొడవ జరిగినట్టు తెలుస్తుందన్నారు. భార్య గొంతుపైన ఉన్న గుర్తులను బట్టి భర్త గొంతు నులిమి చంపినట్టు భావిస్తున్నామన్నారు. క్లూస్ టీం ద్వారా ఆధారాలను సేకరించామని తెలిపారు.

# ఓల్డ్ అల్వాల్ రెడ్డి ఎంక్లేవ్‌లో పార్కు స్థలాన్ని కాపాడిన హైడ్రా




**అల్వాల్, నవభూమి ప్రతినిధి , జూలై 04 -** పార్కు స్థలం పరిరక్షణలో హైడ్రా దూకుడుగా వ్యవహరిస్తుంది. అల్వాల్ సర్కిల్, పరిధిలోని రెడ్డి ఎంక్లేవ్ లో ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోని పార్కు స్థలన్ని హైడ్రా రంగప్రవేశం చేసి అధీనంలోకి తీసుకున్నారు. పార్కు స్థలం చుట్టు యుద్ధ ప్రాతిపదికన ఫెన్సింగ్ ఏర్పాటు చేసారు. దాదాపు 2469 గజాలు, సుమారు 25 కోట్లకు విలువ చేసే స్థలాన్ని హైడ్రా అధికారులు కాపాడారు. హైడ్రా అధికారి మల్లేశ్వర పర్యావేక్షణలో ఫెన్సింగ్ ఏర్పాటు చేయడంతో పాటుగా, పరిరక్షణ చేపట్టారు. ఈ సందర్భంగా ఇక్కడికి విచ్చేసిన కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ హైడ్రా చర్యలపై హర్షం వ్యక్తం చేశారు. గత ఎన్నో ఏళ్లుగా ప్రజల పక్షాన ప్రజల తరఫున పార్కు స్థలం కోసం పోరాటం కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కోట్ల రూపాయల విలువచేసే ఇట్టి స్థలంపై ఆక్రమణదారులు, కబ్జా చేసే ప్రయత్నాలు కొనసాగించారు. ఇట్టి ప్రయత్నాలను తాము అడ్డుకోవడం జరిగిందని తెలిపారు. నేడు ఎట్టకేలకు హైడ్రా రంగప్రవేశంతో కోట్లాది రూపాయల విలువచేసే, పార్కు స్థలం ప్రజలకు అందుబాటులోకి రావడం పట్ల ఆమె సంతోషం వ్యక్తపరిచారు. ఇట్టి స్థలాన్ని ప్రజా అవసరాల మేరకు తీర్చి దిద్దుతామని ఆమె పేర్కొన్నారు. ప్రధానంగా సర్కిల్ లో ఎక్కడ లేనటువంటి విధంగా పార్కును అభివృద్ధి చేస్తామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా లోక సత్తా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్మ మాట్లాడుతూ.. వీళ్ళ తరబడి కబ్జాదారులకు కనుసనల్లో ఉన్న పార్కు స్థలానికి నేడు హైడ్రా ద్వారా మోక్షం లభించడం పట్ల హర్షం వ్యక్త పరిచారు. కాలనీ అధ్యక్షుడు దివాకరరెడ్డి మాట్లాడుతూ కొన్నేళ్ళగా తాము దాదాపు 2460 గజాల పార్కు స్థలం పరిరక్షణకు పోరాటం కొనసాగించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఇట్టి సమస్యలు హైడ్రా దృష్టికి తీసుకెళ్లగా ఆ ఎట్టకేలకు పార్కు స్థలానికి మోక్షం లభించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఇట్టి స్థలంలో త్వరలో పార్కును అభివృద్ధి చేసుకుంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీవాసులు నరసింహారెడ్డి, ప్రశాంత్ రెడ్డి, తదితరు ఉన్నారు

# మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి

- ■ అల్లూరి జయంతి వేడుకల్లో ఎంపీ ఈటల రాజేందర్, వడ్డేపల్లి రాజేశ్వరరావులు
- ■ ఉషా ముల్లపూడి మాల్ వద్ద అల్లూరి విగ్రహానికి ఘనంగా నివాళులు





**కూకట్‌పల్లి, జూలై 4 (నవభూమి ప్రతినిధి):** మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతిని పురస్కరించుకొని కూకట్‌పల్లి ఉషా ముల్లపూడి సౌత్ ఇండియా షాపింగ్ మాల్ వద్ద అల్లూరి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. కమిటీ సభ్యుల ఆహ్వానంతో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు కార్యక్రమానికి హాజరయ్యారు. అల్లూరి విగ్రహానికి పుష్పమాలలు సమర్పించి ఘన నివాళులర్పించిన అనంతరం, ఎంపీ ఈటల మాట్లాడుతూ...భారత స్వాతంత్ర్య సంగ్రామంలో అల్లూరి సీతారామరాజు గారి పాత్ర చిరస్మరణీయం అన్నారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం చేసిన యువ నాయకుడిగా ఆయన జీవితం నేటి యువతకు మార్గదర్శకంగా నిలవాలన్నారు. ఆయన త్యాగాలను స్మరించుకుంటూ, భావి తరాలకు ఆ స్ఫూర్తిని చేరవేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యాంజాల పద్మయ, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కోడిచేర్ల మహేందర్, కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు, యువత భారీగా పాల్గొన్నారు.

# వంగవీటి మోహన రంగా జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్- జూలై 4:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి ప్రగతి నగర్ లో ఈరోజు శ్రీ వంగవీటి మోహన రంగా గారి జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఉత్సవాలల్లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ వంగవీటి మోహన రంగ ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గాజుల సుజాత, మాజీ కోఆప్షన్ సభ్యులు చంద్రగిరి సతీష్, కమిటీ సభ్యులు పృథ్వీ, బోనం నాయుడు, మల్లేశ్వర్ రావు, సుధాకర్, లచ్చిబాబు, జైరాం, రంజిత్, శివ, నాగరాజు, కమిటీ సభ్యులు స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

# వంగవీటి మెహనరంగా ఆశయసాధనకై యువత ఉద్యమించాలి: పుప్పాల



**కుత్బుల్లాపూర్- జూలై 4:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గ నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ లో ఈరోజు వంగవీటి మోహన రంగా జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఉత్సవాలల్లో 129 డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ పాల్గొని విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దివాకర్ , మాజీ కోఆప్షన్ సభ్యులు చంద్రగిరి సతీష్ కమిటీ సభ్యులు పృథ్వీ, బోనం నాయుడు, మల్లేశ్వర్ రావు, సుధాకర్, లచ్చిబాబు, జైరాం, రంజిత్, శివ, నాగరాజు, కమిటీ సభ్యులు స్థానికులు, తదితరులు పాల్గొన్నారు..

## భూమి, భుక్తి విముక్తి, కోసం పోరాడి అమరుడైన తెలంగాణ సాయుధ

# పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య ఆశయాలు సాధిస్తాం

**కుత్బుల్లాపూర్ - జూలై 4:(నవభూమి ప్రతినిధి)** సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతిని షాపూర్ నగర్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకానీ లక్ష్మణ్ మాట్లాడుతూ. వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రలో జూలై 4 అతి ముఖ్యమైన రోజు వీర తెలంగాణ సాయుధ పోరాటానికి అంకురార్పణ జరిగిన రోజు. వీర తెలంగాణ సాయుధ పోరాటాన్ని రగిలించిన అగ్గి రవ్వ దొడ్డి కొమరయ్య అమరుడైన రోజు అమరత్వానికి 79 ఏళ్లు నిండుతున్న తెలంగాణ సాయిధ పోరాట స్పూర్తి నేటికీ రగులుతానే ఉంది 1946 నుండి 1951 వరకు జరిగిన సాయుధ పోరాటంలో భూమిలేని పేదలకు 30 లక్షల ఎకరాల భూమి పంచి తెలంగాణ పల్లెల నుండి దొరలను నిజాం రజాకార్లను తరిమిన చరిత్ర కమ్యూనిస్టులదనీ సాయుధ పోరాటంలో నిజాం రజాకర్ సైన్యాలకు పటేల్ సైన్యాలకు ఎదురొడ్డి పోరాడి 4,000 మంది నాయకులు కార్యకర్తలు ప్రజలు ప్రాణ త్యాగాలు చేసి దున్నేవాడికే భూమి, ప్రజలను వెట్టిచాకిరి నుండి విముక్తి చేయడం జరిగిందని అలాంటి త్యాగాల చరిత్రను ఇప్పుడున్న బిజెపి నాయకులు తెలంగాణ పోరాటం ముస్లిం రాజుకు హిందూ ప్రజలకు మధ్య గొడవగా చిత్రీకరిస్తున్నారని, తెలంగాణ ప్రజల పోరాట వరసత్వాన్ని అపహస్యం చేస్తున్నారని కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాలనలో పేదలకు కార్మికులకు ఒరిగిందేమీ లేదని ప్రజలకు మేలు చేయకపోగా పోరాడి ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న



చట్టాలను అమలు చేయకుండా కార్పొరేట్ సంస్థలకు ప్రజలను కార్మికులను గంపగుత్తాగా బానిసలుగా చేసే కుట్ర చేస్తున్నారని ప్రభుత్వ రంగాన్ని మొత్తం నిర్వీర్యం చేసి విద్యా వైద్యం ఉద్యోగం ప్రజలకు అందుబాటులో లేకుండా చేస్తున్నారని ఈ విధానాలకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాట వారసులుగా విద్యా వైద్యం ఉద్యోగం కనీస వేతనాలపై పోరాడాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ నాయకులు పసుల అంజయ్య, రావుల స్వాతి, ఈ దేవదానం, కే శీను నర్సింలు, దుర్గ నాయక్ సురేష్, లింగం, తదితరులు పాల్గొన్నారు .

# ఘనంగా వంగవీటి రంగా జయంతి

- కార్యక్రమంలో ఎంపీ ఈటల రాజేందర్, వడ్డేపల్లి రాజేశ్వరరావులు
- కూకట్‌పల్లిలో కాపు సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళి



**కూకట్‌పల్లి, జూలై 4 (కూకట్ పల్లి నవభూమి):** వంగవీటి మోహన రంగా జయంతిని పురస్కరించుకొని కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కెపిహెచ్బి కాలనీ మరియు బాలాజీనగర్‌లో కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. బీజేపీ రాష్ట్ర



కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావుతో కలిసి, రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ...వంగవీటి మోహన రంగా ప్రజాస్వామ్య పరిరక్షకుడిగా, సామాజిక న్యాయానికి పోరాడిన మహానాయకుడిగా చరిత్రలో నిలిచారన్నారు. ఆయన ఆశయాలు యువతకు స్పూర్తిగా ఉండాలన్నారు. సమాజంలోని అన్ని వర్గాల మధ్య సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయం అన్నారు. యువత రంగా ఆశయాలను అనుసరిస్తూ ప్రజల కోసం పనిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి అసెంబ్లీ ఇన్‌చార్జ్ మాధవరం కాంతారావు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యాంజాల పద్మయ, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, మూసాపేట డివిజన్ కార్పొరేటర్ కోడిచేర్ల మహేందర్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు, కాపు సంఘం సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# తెలంగాణ స్వయంపాలనకు బీజం వేసిన వీరుడు, దొడ్డి కొమురయ్య త్యాగం చిరస్మరణీయం

- తెలంగాణ స్వయం పాలన ఆకాంక్షలకు ఊపిరిలూదిన సాయుధ పోరాట కాలపు తొలి అమరుడు దొడ్డి కొమురయ్య త్యాగం చిరస్మరణీయం
- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్ -నవభూమి:** తెలంగాణ స్వయం పాలన ఆకాంక్షలకు ఊపిరిలూదిన సాయుధ పోరాట కాలపు తొలి అమరుడు శ్రీ దొడ్డి కొమురయ్య త్యాగం చిరస్మరణీయం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా మల్లాపూర్ ఎలిఫెంట్ చౌరస్తా లో గల విగ్రహానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,భూమి కోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్పూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కణిక, తెలంగాణ రైతాంగ సాయుధ





పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి ప్రతి ఒక్కరూ నివాళులు అర్పించడం మనందరి బాధ్యత అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎల్బీ స్టేడియానికి తరలి వెళ్లిన బొల్లారం కాంగ్రెస్ శ్రేణులు

### సభను జయప్రదం చేద్దాం

### మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి



**పఠాన్‌చెరు - నవభూమి ప్రతినిధి-** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్న కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుల సమ్మేళన కార్యక్రమాన్ని భారీగా తరలివెళ్లి జయప్రదం చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, బొల్లారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి అన్నారు. జాతీయ నాయకులు మల్లికార్జున కార్గే ముఖ్యఅతిథిగా హాజరుకానున్న ఈ సభకు వి.చంద్రారెడ్డి మరియు బొల్లారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నగరంలోని ఎల్బీ స్టేడియానికి వాహనాల్లో కాంగ్రెస్ జెండాలు, కండువాలు చేత పట్టి తరలి వెళ్లారు. సభను జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి, మాజీ కౌన్సిలర్ గోపాలమ్మ, మున్సిపల్ నాయకులు పాండు, ధర్మారావు, శంకర్, శీను, మాజీ వార్డ్ సభ్యుడు భాస్కర్, మున్సిపల్ యువజన నాయకులు బషీర్, ఇమ్రాన్, బంగారిగళ్ల ప్రవీణ్, సోహైల్, శ్యామ్, ధన్రాజ్, తదితర పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## మత సామరస్యానికి ప్రతీక మొహర్రం : ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి




**పటాన్ చెరు - నవభూమి ప్రతినిధి-** మత సామరస్యానికి, త్యాగనిరతికి మొహర్రం పర్వదినం ప్రతీకగా నిలుస్తుందని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మొహర్రం సందర్భంగా ఆటో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి ఆధ్వర్యంలో పటాన్ చెరు పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా శుక్రవారం సాయంత్రం షర్బత్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో హిందూ ముస్లిం సోదరులు కలిసి నిర్వహించుకునే పండుగ మొహర్రం అన్నారు. ధర్మ పరిరక్షణ, శాంతియుత సమాజ స్థాపన కోసం మహమ్మద్ ప్రవక్త మనవడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ చేసిన ప్రాణత్యాగం నుంచి నేటి సమాజం తెలుసుకోవాల్సింది ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, అఫ్జల్, వెంకటేష్, షకీల్, ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు

## వంగవీటి మోహన రంగా జయంతి వేడుకలు నిర్వహించిన కాపు సంఘం నాయకులు

**అశ్వారావుపేట టౌన్ జూలై 4 నవభూమి:** అశ్వారావుపేట అమ్మ సేవా సదన్ వృద్ధాశ్రమంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. కేక్ కట్ చేసి వృద్ధులకు ఫ్రూట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు కురిశెట్టి నాగబాబు నాయుడు, ఉపాధ్యక్షులు పసుపులేటి రామస్వామి నాయుడు కుమార్ పాల్గొన్నారు

# కూకట్‌పల్లిలో స్వామి వివేకానంద విగ్రహ ఆవిష్కరణ

■ హాజరైన ఎంపీ ఈటల రాజేందర్, వడ్డేపల్లి రాజేశ్వరరావులు





**కూకట్‌పల్లి, జూలై 4 (నవభూమి ప్రతినిధి):** మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గంలోని కెపిహెచ్బి రోడ్ నెం.1 వద్ద చత్రపతి ధర్మరక్షణ సేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద విగ్రహాన్ని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ ఆవిష్కరించారు. స్వామి వివేకానంద 123వ వర్ధంతిని పురస్కరించుకుని సేన అధ్యక్షుడు వేణుగోపాల్ మరియు వారి మిత్రబృందం ఈ విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, మాధవరం కాంతారావు ముఖ్య అతిథులుగా హాజరై, ఎంపీతో కలిసివిగ్రహ ఆవిష్కరణలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ. స్వామి వివేకానంద ఈ దేశ యువతకు చిరస్థాయిగా ప్రేరణనిచ్చిన మహనీయులు. వారి సందేశాలు నేటి సమాజానికి మార్గదర్శకాలు. యువత స్వామిజీ బాటలో నడిచి దేశ నిర్మాణంలో భాగస్వాములవ్వాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, చత్రపతి ధర్మరక్షణ సేన సభ్యులు, యువత, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# రాజ్యాంగ పరిరక్షణే భవిష్యత్తుకు మార్గం

**(1 వ పేజీ తరువాయి)** ఈ పథకం కింద రాష్ట్రంలో 29 లక్షల పంప్ సెట్ల గాను రైతుల పక్షాన ప్రభుత్వం ఇప్పటివరకు 17 వేల కోట్లు విద్యుత్ సంస్థలకు కట్టింది అన్నారు. భూమిలేని నిరుపేద ప్రజానీకానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ప్రతి సంవత్సరం 12,000 వారి ఖాతాల్లో జమ చేస్తున్నామని వివరించారు. చేయూత పథకం కింద వివిధ రకాల పెన్షన్ దారులకు 43 లక్షల మందికి ఇప్పటివరకు ప్రజా ప్రభుత్వం 17,958 చెల్లించిందని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి పేదవానికి ఇల్లు ఉండాలన్న ఆలోచనతో ఐదు లక్షల రూపాయలు వెచ్చించి ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నామని తెలిపారు. మొదటి దశలో ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇళ్ల చొప్పున 4.5 లక్షల ఇళ్లు నిర్మిస్తున్నాం అన్నారు. 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ వాడుకునే గృహజ్యోతి పథకంతో ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లోని 80% మందికి కరెంటు బిల్లు కట్టే పని లేకుండా పోయింది అన్నారు. గృహ జ్యోతి పథకం కింద పేదల పక్షాన ప్రభుత్వం 2,110 కోట్లు విద్యుత్ సంస్థలకు చెల్లించిందని డిప్యూటీ సీఎం తెలిపారు. 500 కే ఎల్పిజి గ్యాస్ సిలిండర్ కోసం రాష్ట్ర ప్రభుత్వం 641 కోట్లు పేదల పక్షాన గ్యాస్ సంస్థలకు చెల్లించిందని తెలిపారు. పేదలు, బడుగు బలహీన వర్గాలు అనారోగ్యానికి గురైతే వైద్యం అందక ఇబ్బందులు పడొద్దు అనే ఉద్దేశంతో రాజీవ్ ఆరోగ్యశ్రీ ఐదు లక్షల పరిమితిని 10 లక్షలకు పెంచాం, ఈ పథకం కింద రాష్ట్రంలోని 93 లక్షల కుటుంబాలకు ఉచితంగా వైద్య సహాయం అందుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా వడ్డీ లేని రుణాలను డ్వాక్రా మహిళలకు పంపిణీ చేస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి సంవత్సరం 21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు అందించాం అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్నాం.. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 93 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుంది పేదల పక్షాన ప్రభుత్వమే ఈ పథకం కోసం 13,500 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. నిరుపేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభిస్తున్నాం, ఒక్కో పాఠశాలను 25 ఎకరాల్లో 200 కోట్లు వెచ్చించి నిర్మిస్తున్నామని తెలిపారు. ఒకేసారి 105 స్కూల్స్ మంజూరు చేశాం రాష్ట్ర చరిత్రలో ఈనాడు ఇలాంటి సంఘటనలు జరగలేదని తెలిపారు. అటవీ హక్కుల చట్టం కింద రాష్ట్రంలోని పేద గిరిజనులకు 6.70 లక్షల ఎకరాలను నాటి కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేయగా ఆ భూములన్నిటిని సాగులోకి తెచ్చేందుకు ఇందిరా సౌర గిరిజన వికాస పథకం కింద 12,500 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. ఈ పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు ఈ పథకం కింద గిరిజన రైతులకు సోలార్ పంప్ సెట్లు, డ్రిప్పు, స్ప్రింక్లర్లను ఏర్పాటుచేసి ఉద్యాన పంటలు సాగు చేసేందుకు మొత్తం ఉచితంగా రైతులకు అందజేస్తున్నామని తెలిపారు. కేవలం సంవత్సరంన్నర కాలంలో ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తట్టుకోలేక ఏడుస్తూ విమర్శలు చేసే వారి గురించి కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటికి ప్రచారం చేయాలి, ప్రజల కోసమే ఈ ప్రభుత్వం పని చేస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు.

## వావిలాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన

■ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి

■ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి-** ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి చేస్తున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని వావిలాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మోల్డ్ టెక్ కంపెనీ సహకారంతో బాలవికాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 25 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న రెండు అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు శుక్రవారం ఎమ్మెల్యే జీఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్య తరగతి విద్యార్థులు అత్యధికంగా విద్యను అభ్యసించే. ప్రభుత్వ పాఠశాలలో ఆధునిక మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. విద్యతోపాటు క్రీడారంగంపై ఆసక్తి పెంపొందించేలా ప్రతి పాఠశాలలో మైదానాలను ఏర్పాటు చేస్తూ వివిధ క్రీడలకు సంబంధించిన కోర్టులు నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ఒక్కో విద్యార్థిపై వేలాది రూపాయలు ఖర్చు చేస్తోందని.. జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్న లక్ష్యంతో చదువుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, బాల వికాస్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శౌరి రెడ్డి, గడ్డపోతారం మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య, నవనీత్ రెడ్డి, రవీందర్, పరిశ్రమ ప్రతినిధులు, స్థానిక నాయకులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

# ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదలకై పిడిఎస్యూ

## విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బంద్: 3వ రోజు విజయవంతం

**పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి-** పటాన్ చేరువు పట్టణ కేంద్రంలో పీజీ డిగ్రీ కళాశాలలో బంద్ విజయవంతం అనంతరం స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేయడం జరిగింది. పిడిఎస్యూ తెలంగాణ రాష్ట్ర పిలుపులో భాగంగా ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వండి విద్యార్థుల విద్య భవిష్యత్తు నిలబెట్టండి అని పిడిఎస్యూ జిల్లా ఉపాధ్యక్షులు సందీప్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని గత మూడు సంవత్సరాల నుండి విద్యార్థులకు రావలసిన ఫీజు రియంబర్మెంట్ స్కాలర్షిప్ 7200 కోట్ల రూపాయలు పెండింగ్లో ఉండడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులు పై చదువులు చదవాలంటే కార్పొరేట్ కళాశాలలోని ఫీజులు కట్టాలని యాజమాన్యం ఒత్తిడి గురి చేయడం వల్ల విద్యార్థులు చదువులని మానేసే పరిస్థితి నెలకొంటుంది. విద్యార్థులకు రావలసిన బకాయిలు తక్షణమే విడుదల చేసి వారికి న్యాయం చేయాలని ప్రగశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం గా డిమాండ్ చేస్తూ శుక్రవారం నుండి మూడు రోజులపాటు డిగ్రీ పీజీ ఇంజనీరింగ్ ప్రొఫెషనల్ కళాశాలల బంద్ పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు.ఇప్పటికైనా ప్రభుత్వం దీనిపై స్పందించి



తక్షణమే విద్యార్థులకు రావలసిన 7200 కోట్ల బకాయిలను విడుదల చేయాలని లేనియెడల సీఎం కార్యాలయాన్ని ముట్టడిస్తామని ప్రగశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ డిమాండ్ చేస్తున్నాము అని తెలిపారు.ఈ కార్యక్రమములో పిడిఎస్యూ జిల్లా నాయకులు శ్రీకాంత్, ప్రమోద్, సుదర్శన్, వంశీ, వాసు పాల్గొన్నారు

# ఎల్‌బి స్టేడియం సభకు తరలి వెళ్లిన జేఎన్టీయూహెచ్ విద్యార్థులు ఇమాన్యూల్ ఆధ్వర్యంలో భారీగా యన్‌యస్‌యుఐ నేతలు



**కూకట్ పల్లి, జూలై 4 (నవభూమి ప్రతినిధి):** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎల్‌బి స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి బహిరంగ సభ జై భీమ్ జై బాపూ జై సంవిధాన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ నుండి తెలంగాణ రాష్ట్ర యన్.యస్.యు.ఐ అధ్యక్షుడు వెంకట స్వామి ఆదేశాల మేరకు విద్యార్థి నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సభకు యన్.యస్.యు.ఐ జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ ప్రధాన నాయకుడు సన్నీ ఇమాన్యూల్ ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు ప్రసాద్, చేతన్, సలీమ్, భూమేష్, మనికంఠ, అభిషేక్, చరిత్, సృజన్, సిద్దార్థ్ తదితరులు హాజరై సభ విజయవంతానికి తమ తోడ్పాటు అందించారు.

# ఎల్‌బి స్టేడియం భారీగా వెళ్లిన కూకట్‌పల్లి కాంగ్రెస్ నేతలు

## జై భీమ్ జై బాపూ జై సంవిధాన్ సభకు తరలి వెళ్లిన నాయకులు



**కూకట్‌పల్లి, జూలై 4 (నవభూమి ప్రతినిధి):** ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన ఎల్‌బి స్టేడియంలో నిర్వహించిన జై భీమ్, జై బాపూ, జై సంవిధాన్ కార్యక్రమానికి కూకట్పల్లి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నేతలు భారీగా తరలివచ్చారు. ఈ సభకు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, సీనియర్ నేతలు పులి శ్రీకాంత్ పటేల్, పులి శివకుమార్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొండకింది పుష్పారెడ్డి, బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధు గౌడ్, నాయకులు భరత్, బండిగా నరసింహ, మందాడి విజయ కుమారి, మట్టే ప్రసన్న కుమార్, జెల్లా శివ తదితరులు పాల్గొన్నారు. విజ్ఞానాన్ని, సామాజిక సమానత్వాన్ని ప్రతినిధీకరించే ఈ కార్యక్రమానికి పలు ప్రాంతాల నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు, సామాజిక నేతలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# ఉప్పల్ నియోజకవర్గం నుండి ఖర్గే సభకు

## తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

**ఉప్పల్, నవభూమి-** ఉప్పల్ నియోజకవర్గం నుండి ఉప్పల్ మాజీ మున్సిపల్ చైర్మన్ మేకల శివారెడ్డి, ఏఎస్ రావు నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పావని మణిపాల్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గం నుంచి ఎల్బీ స్టేడియం లో జరిగిన ఖర్గే సభకు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. మల్లికార్జున్ ఖర్గే, ఏఐసీసీ అధ్యక్షులు, కేసి వేణుగోపాల్, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ ఇంచార్జి

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క ఇతర మంత్రులు, టీపీసీసీ సీనియర్ నాయకులు నాయకత్వంలో జరిగే ఈ కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్ , బొజ్జ రాఘవరెడ్డి , తవిడబోయిన గిరిబాబు, రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, సర్వీ మురళి గౌడ్, ఉప్పల్ ఏ బ్లాక్ జనరల్ సెక్రెటరీ, వినోద్ ముదిరాజ్, ఏఐవైసీ ఎక్స్ కోఆర్డినేటర్, జలీల్ పాషా ఏ బ్లాక్ మైనారిటీ సెక్రటరీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బోజు బిక్షపతి చారి, గ్రేట్ హైదరాబాద్ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు, బెజ్జం



యాదగిరి, రమేష్ గౌడ్, పప్పు గణేష్,నాగేశ్వర్ రెడ్డి , రాజేష్ ,సాయి నితీష్, ఉమేష్, ఉడుత శివ,వినీత్, ఎన్ ఎస్ యు ఐ మాజీ అధ్యక్షులు మను బ్రహ్మ, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మధు, అప్పు,విష్ణు,వినయ్,శివద్రి, మని, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# వంగవీటి రంగా జయంతి వేడుకల్లో మీడియా మిత్రుల ఘన నివాళి

## ■ విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ

**కూకట్‌పల్లి, జూలై 4 (నవభూమి ప్రతినిధి):** భాగ్యనగర్ కాలనీ కూకట్‌పల్లిలో మీడియా మిత్రుల ఆధ్వర్యంలో శ్రీ క్రీ. శే. వంగవీటి మోహన రంగా 78వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకుడు, పాత్రికేయుడు తెల్ల హరికృష్ణ ముఖ్య అతిథిగా హాజరై, రంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా హరికృష్ణ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, పెన్సిల్స్, పెన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి పాత్రికేయ మిత్రులు దాసరి రాహుల్ ప్రదీప్, ఎడ్ల రంజిత్, ఇప్ప రాకేష్, కొత్తూరు మహేష్, సత్య ప్రసాద్, నాగ మణికంఠ నాయుడు, మారుతి సాగర్, అనిల్ యాదవ్, వెంకట్ తదితరులు పాల్గొని రంగా చిత్రపటానికి పుష్పాంజలి



అర్పించారు. విద్య, సమాజం పట్ల వంగవీటి రంగా గారి చూపిన స్ఫూర్తితో ఈ కార్యక్రమం నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు

# జైబాపు జైసంవిదాన్‌కు తరలివెళ్లిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు

**మేడ్చల్ - జూలై 4 (నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ రోజు జై బాపు జై సంవిదాన్ కార్యక్రమం లో భాగంగా హైద్రాబాద్ ఎల్బి స్టేడియం లో జరుగు గ్రామ అధ్యక్షుల సమ్మేళనం కు మేడ్చల్ నియోజకవర్గం ఘట్కేసర్ మున్సిపల్ నుండి సుమారు 500మంది తొ సభకు బయలు దేరడం జరిగింది. జై.. కాంగ్రెస్.. జై.. కాంగ్రెస్ఈ రోజు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా పాల్గొన్న అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిశ్రీ మల్లికార్జున ఖర్గే గారిలి సమావేశానికి మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జి తోటకూర వజ్రెష్ యాదవ్ అధ్యర్యంలో స్వాగతం పలికెందుకు ఘట్కేసర్ మున్సిపల్ నుండి భారీ జనం తో బయలుదేరిన ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ బి బ్లాక్ అధ్యక్షుడు లివేముల మహేష్ గౌడ్ మున్సిపల్ అధ్యక్షుడు ముత్యాలు యాదవ్ ఈ కార్యక్రమం లోకీసర గుట్ట దేవాలయ డైరెక్టర్లు ఇందిరమ్మ కమిటీ సభ్యులుమాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీ లు మాజీ కౌన్సిలర్లు,విలీన గ్రామాల నాయకులుకాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రధాన కమిటీ సభ్యులు అనుబంధ కమిటీ సభ్యులు కాంగ్రెస్పార్టీజిల్లానాయకులు,,ఎన్ఎసతయు యూత్ కాంగ్రెస్ బీసీ , సెల్ సెల్ నాయకులు మైనారిటీ సెల్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు







## బాలలపై జరిగే 2 రోజుల సదస్సును ప్రారంభించనున్న సుప్రీం కోర్ట్ జస్టిస్ సూర్య కాంత్

### సదస్సుకు హాజరు కానున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హై-కోర్ట్ చీఫ్ జస్టిస్ సుజోయ్ పాల్



**హైదరాబాద్, నవభూమి ప్రతినిధి జూలై 4 :** లిబాలలను లైంగిక నేరాలపట్ల రక్షించడం, వారి హక్కులు -వాయిస్ ఫర్ ది వాయిస్ లెస్లి అనే అంశంపైరేపు, ఎల్లుండి (5 ,6 వ తేదీలలో) రెండు రోజులపాటు రాష్ట్ర స్థాయి స్టేక్హోల్డర్ల సదస్సు మర్రి చెన్నా రెడ్డి మానవ వనరుల సంస్థలో నిర్వహిస్తున్నారు. రేపు ఉదయం జరిగే ఈ ప్రారంభోత్సవ సదస్సుకు సుప్రీం కోర్టు జడ్జి జస్టిస్ సూర్య కాంత్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, హై కోర్ట్ చీఫ్ జస్టిస్ సుజోయ్ పాల్, డీజీపీ జితేందర్, ప్రభుత్వ మహిళా , శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనిత రామచంద్రన్ , యూనిసెఫ్ చీఫ్ ఫీల్డ్ ఆఫీసర్ డాకట్ జలాలెం టిఫన్స్, రాష్ట్ర లీగల్ సెల్ అథారిటీ కార్యదర్శి పంచాక్షరీ లు కూడా హాజరవుతారు. వివిధ అంశాలపై ఈ రెండు రోజుల సదస్సులో జరిగే చర్చల్లో పలువురు ప్రముఖులు పాల్గొంటారు

## శ్రీ వారాహి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే మర్రి , మాజీ కార్పొరేటర్ ఎన్ జగదీష్ గౌడ్



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** మల్కాజిగిరి లోని శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం ఘనంగా పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన శ్రీ గణపతి, శ్రీ మహాలక్ష్మి,సుదర్శన.అరుణ, రుద్ర సహిత శత చండీ యాగము కార్యక్రమాలను ఆలయ కమిటీ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి , మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్లు ఎం జగదీష్ గౌడ్ , మంజుల గౌడ్ లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మా రెడ్డి రాజశేఖర్ రెడ్డి, వెంకన్న, వి శ్రీనివాస్ గౌడ్,రాము యాదవ్, రాములు,లక్ష్మణ్ రావు,శ్రీకాంత్,భారతి, కార్యనిర్వాహకులు,సుధాకర్ శర్మ తెలంగాణ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు, శ్రీనివాస్,బ్రాహ్మణ సంఘం కార్య వర్గ సభ్యులు అనేక మంది పాల్గొన్నారు.

## నూతన వస్త్రాలంకరణలో పాల్గొన్న నరేష్ రెడ్డి

**తిరుమలాయపాలెం నవభూమి జూలై 04-** మండల పరిధిలోని సుబ్లేడ్ గ్రామంలో శుక్రవారం జరిగిన మల్యాల సతీష్ కుమార్తె కుమారుల నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి పాల్గొని చిరంజీవులను ఆశీర్వదించారు వారికి నూతన వస్త్రాలను అందజేశారు

# జేఎన్టీయూహెచ్‌లో నూతన విద్యా విధానానికి రూపురేఖలు

- ముఖ్యఅతిథిగా హాజరైన వీసీ ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి
- ఆర్25 నిబంధనలపై బోర్డ్స్ ఆఫ్ స్టడీస్ సమావేశం
- జేఎన్టీయూహెచ్‌లో 14 బోర్డ్స్ ఆఫ్ స్టడీస్ సభ్యులతో సమావేశం
- క్రెడిట్ విధానంలో బీటెక్ కోర్సు మొత్తం 164 క్రెడిట్లతో ఉంటుంది
- అన్ని కళాశాలల్లో పాఠ్య, పరీక్షా, ఇంటర్న్‌షిప్ షెడ్యూల్ సమన్వయంగా ఉండేలా చర్యలు





**కూకట్‌పల్లి, జూలై 4 (నవభూమి ప్రతినిధి):** జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం హైదరాబాద్ (జేఎన్టీయూహెచ్) వీసీ ప్రొఫెసర్ టి. కిషెన్ కుమార్ రెడ్డి శుక్రవారం విశ్వవిద్యాలయ ప్రాంగణంలో జరిగిన 14 బోర్డ్స్ ఆఫ్ స్టడీస్ సభ్యులతో సమావేశమై రాబోయే విద్యా సంవత్సరానికి (2025, 26) అమల్లోకి రానున్న ఆర్25 నిబంధనల ముఖ్యాంశాలను వివరించారు. జూలై 3 నుండి 5 వరకు జరిగిన సంయుక్త బోర్డ్స్ ఆఫ్ స్టడీస్ సమావేశాల్లో ఈ విధానాలను తుది ఆకారంలోకి తీసుకువచ్చారు. జేఎన్టీయూహెచ్ ఆధీనంలోని నాన్ ఆటోనమస్ కళాశాలల్లో వీటిని తప్పనిసరిగా అమలు చేయనున్నారు. ఆటోనమస్ కళాశాలలకు సూచనాత్మకంగా మార్పులతో పాటుగా ఈ విధానాలను అనుసరించేందుకు ప్రోత్సహిస్తున్నారు.

**ఆర్25 నూతన విధానంలోని ముఖ్యాంశాలు:**

క్రెడిట్ విధానంలో బీటెక్ కోర్సు మొత్తం 164 క్రెడిట్లతో ఉంటుంది. సీజీపీఏ లెక్కింపు కోసం ఉత్తమ 160 క్రెడిట్లు పరిగణనలోకి తీసుకుంటారు. నిష్క్రమించిన 4 క్రెడిట్లు (ల్యాబ్‌లు, ప్రాజెక్టులు మినహాయించి) వదలుకోవచ్చు. నైపుణ్యాభివృద్ధి కోర్సులలో రెండో, మూడో సంవత్సరాల్లో ఒక్కొక్క సెమిస్టర్‌కు ఒకటి చొప్పున నాలుగు 1క్రెడిట్ కోర్సులు వీటిలో 3 డొమైన్ స్పెసిఫిక్, 1 ఇంటర్‌డిసిప్లినరీ లేదా 2ం2 రూపంలో ఉంటాయి. విద్యార్థులు రెండో సంవత్సరం అనంతరం కోర్సులు పూర్తి చేసి, అదనంగా 6 వారాల వృత్తిపరమైన శిక్షణ తీసుకుంటే కోర్సు నుంచి నిష్క్రమించవచ్చు. మళ్లీ మూడో సంవత్సరం ప్రవేశానికి అవకాశం ఉంటుంది. విద్యార్థులు ఒక సెమిస్టర్ ముందుగానే మోక్ కోర్సులకు నమోదు చేసుకునే వీలుండి, తరువాతి సెమిస్టర్‌లో క్రెడిట్లను పొందవచ్చు. తప్పనిసరి కోర్సులు మొత్తం 3 క్రెడిట్లులలో భారత జ్ఞాన పరంపర, పర్యావరణ శాస్త్రం (1 క్రెడిట్ చొప్పున), లైంగిక వివేచన, భారత రాజ్యాంగం (0.5 క్రెడిట్ చొప్పున) ఉంటాయి. కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ లలో

న్యాయ సమ్మత కారణాలతో మధ్యంతర పరీక్ష మిస్ అయిన విద్యార్థులకు సి బి టి ద్వారా అవకాశమిస్తుంది. తప్పిన విద్యార్థులకి వెసులుబాటు విషయంలో బోఎస్ ఛైర్మన్లు తత్సమానమైన సబ్జెక్టుల పట్టికను రూపొందించనున్నారు. ప్రతి కోర్ బ్రాంచ్‌లో మైనర్ ప్రోగ్రామ్‌లను ప్రవేశపెడతారు. అవసరమైన వసతులు ఉన్నాయా అనే విషయాన్ని డి ఏఏఏ పరిశీలిస్తుంది. అకడమిక్ క్యాలెండర్ సమన్వయం లో

అన్ని కళాశాలల్లో పాఠ్య, పరీక్షా, ఇంటర్న్‌షిప్ షెడ్యూల్ సమన్వయంగా ఉండేలా చర్యలు తీసుకుంటారు. స్టార్టప్ కల్చర్‌కు ప్రోత్సాహం విషయంలో

రెండో సంవత్సరం నుండి స్టార్టప్, ఆవిష్కరణలపై ప్రత్యేక కోర్సు ఉంటుంది. గణిత ప్రయోగశాలలో విద్యార్థుల విశ్లేషణాత్మక నైపుణ్యాలను పెంపొందించేందుకు గణిత ప్రయోగశాల కోర్సు ప్రవేశపెడతారు. సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ లలో

ప్రతి కోర్సును ఐక్యరాజ్య సమితి ఎస్ డి జి తో అనుసంధానం చేశారు. ఈ సమావేశానికి ఐఐటీలు, ఎన్ఐటీలు, కేంద్రంగా నిధులు పొందే విద్యాసంస్థలు, రాష్ట్ర విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లు, పరిశ్రమల ప్రతినిధులు, పూర్వ విద్యార్థులు హాజరై అభిప్రాయాలు వెల్లడించారు. వారి సూచనలను చివరి విధాన రూపకల్పనలో పరిగణనలోకి తీసుకుంటామని వీసీ తెలిపారు.

# డెంగ్యూ, మలేరియా సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- కమిషనర్ ఎన్. వెంకట్ రెడ్డి





**దమ్మాయిగూడ, జులై4,(నవభూమి న్యూస్):** 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక సూచనలలో భాగంగా దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని శశాంక్ ఎనక్లేవ్ కాలనీలో అక్కడి కాలనీ స్థానిక ప్రజలకు డెంగ్యూ, మలేరియా సీజనల్ వ్యాధులు రాకుండా అవగాహన, వన మహోత్సవంలో భాగంగా శుక్రవారం 9వ వార్డులో మున్సిపల్ కమిషనర్ ఎన్.వెంకట్ రెడ్డి మరియు మున్సిపల్ సిబ్బంది 180 మొక్కలు నాటడం జరిగింది. ఇంటింటికీ పొడి,తడి వ్యర్థాల వేరు చేయడం పై అవగాహన, వీధి మరియు పెంపుడు కుక్కలపై ఎ సి పి ప్రచారం. రోజువారి కార్యక్రమాలతో పాటుగా వాణిజ్య లైసెన్స్ లు

భువన్ సర్వే, పబ్లిక్ టాయిలెట్ సందర్శన మరియు భూగర్భ మురికి కాలువలో చెత్త తొలగింపు,రోడ్డుకు ఇరుపక్కలో ఉన్న చెత్తను మరియు పొదలు తొలగింపు చేయడం జరిగింది. మెయిన్ రోడ్డు లో గుంతలు ఎక్కువగా ఉన్న చోట సి సి,మొరంతో గుంతలు పూడ్చడం జరిగింది. ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన మరియు భువన్ సర్వే యాప్ లో ఆస్తులు నమోదు పరిశీలన,అలాగే రోజువారీగా నిర్వహించే 100 రోజుల కార్యక్రమాలు దిగువ జాబితాలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.వెంకట్ రెడ్డి, డి ఈ.ఈ. ఎస్.బాల మురళి, మున్సిపల్ మేనేజర్ ఎ.వెంకటేష్ ,సానిటరీ ఇన్స్ పెక్టర్ కె.ప్రభు , వార్డ్ ఆఫీసర్స్ , మహిళ సంఘం మహిళలు మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ సభకు తరలి వెళ్లిన కాంగ్రెస్ యువజన విభాగ సభ్యులు

## తెలంగాణ రాష్ట్ర యువ కాంగ్రెస్ కార్యదర్శి జిట్టా రమ్య సునీల్ యాదవ్ తరపున ఘనస్వాగతం



**కూకట్‌పల్లి, జూలై 4 (నవభూమి ప్రతినిధి):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎల్.బి. స్టేడియంలో నిర్వహించిన జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ కార్యకర్తల సమ్మేళనానికి కాంగ్రెస్ పార్టీకి చెందిన యువత హాజరై సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్లకు కాంగ్రెస్ యువజన విభాగం తరపున ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర యువ కాంగ్రెస్ కార్యదర్శి జిట్టా రమ్య సునీల్ యాదవ్ మాట్లాడుతూ...తెలంగాణలో కాంగ్రెస్ కేడర్‌ను ఏకం చేసి ఉత్సాహభరితంగా ముందుకు తీసుకెళుతున్న ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ గార్లకు యువత తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావంలోని ఆదర్శాల్ని, రాజ్యాంగ పరిరక్షణకు తీసుకుంటున్న నడకను ఈ సభ ప్రతిబింబిస్తోందని యువత పేర్కొంది.

# యువతకి ఆదర్శం స్వామి వివేకానంద: ఏనుగు సుదర్శన్ రెడ్డి





**మేడ్చల్ - జూలై 4:(నవభూమి ప్రతినిధి)** ఆధునిక భారత దేశ చరిత్రలో దేశ సంస్కృతి సంప్రదాయాలను పునరుజ్జీవనం కొరకు పాటుపడిన రూపశిల్పిగా స్వామి వివేకానంద చరిత్రలో నిలిచిపోతారని కొనియాడిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డశుక్రవారం స్వామి వివేకానంద వర్ధంతిని పురస్కరించుకొని అవుశాపూర్‌లో వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు ఏనుగు లక్ష్మారెడ్డి సీనియర్ నాయకులు సత్యనారాయణ లక్ష్మణ్ యాదవ్ దర్శన్ సదానంద రెడ్డి మచ్చేందర్ రెడ్డి భాను యాదవ్ సాయిలు మహేష్ మండల కార్యదర్శి కృష్ణ యాదవ్ రాజశేఖర్ రెడ్డి బాలు యాదవ్ రమేష్ నాయుడు గుండె నరేష్ శ్రీనివాస్ ముత్యాలు వెంకటేష్ గౌడ్ గ్రామ పెద్దలు యువత తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి

■ తెలంగాణ ప్రజా సంఘాల పోరాట ఐక్యవేదిక పిలుపు





**కుత్బుల్లాపూర్ - జూలై 4:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రగతి నగర్ సుందరయ్య భవన్లో తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా నాయకులు ఎం చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. బాచుపల్లి మండల తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక కన్వీనర్ బి వెంకట రామయ్య ప్రజా సంఘాల నాయకులు పాల్గొని జులై 9 దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని తీర్మానించడం జరిగింది.
కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయటం ద్వారా ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కన్వీనర్ బి. వెంకట్రామయ్య గారు, సిఐటియు నాయకులు ఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ దేశ వ్యాప్త సమ్మెకు ప్రజలు ప్రజాతంత్ర వాదులు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్మిక వర్గం పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్ ను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. పారిశ్రామిక సంబంధాల కోడ్ ద్వారా ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ ను చట్టబద్ధం చేసి రెగ్యులర్ ఉద్యోగుల ఉద్యోగ భద్రతకు ముప్పుతెచ్చిందన్నారు. లేబర్ కోడ్స్ ప్రకారం ట్రేడ్ యూనియన్ల ను ఉద్యోగుల కార్మికుల సంఘటిత శక్తిని బలహీనపరిచే విధంగా ఉన్నాయన్నారు. పారిశ్రామిక సంబంధాల కోడ్ అమలు అయితే 300 మంది లోపు పని చేసే పారిశ్రామిక సంస్థల్లో యాజమాన్యాలు ప్రభుత్వ అనుమతి లేకుండానే యథేచ్ఛగా కార్మికుల్ని తొలగించవచ్చని ఇది అత్యంత ప్రమాదకరమైందన్నారు. ట్రేడ్ యూనియన్ల ఏర్పాటు రిజిస్ట్రేషన్ లను కట్టిన తరం చేస్తుందన్నారు. కార్మికులు సమ్మె చేయటం సాధ్యం కాకుండా ఆంక్షలు విధిస్తుందన్నారు. సామాజిక భద్రత కోడ్ అమలు వల్ల ఉద్యోగులు పొందే ఈపీఎఫ్ కాంట్రిబ్యూషన్ 12 నుండి 10 శాతానికి తగ్గిపోతుందన్నారు. ఒక సంస్థ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఈపీఎఫ్ నుండి మినహాయింపు పొందేందుకు ప్రభుత్వానికే అధికారం ఇచ్చింది అన్నారు. అంటే ఈ కోడ్ అమలు అయితే భవిష్యత్తులో ఈపీఎఫ్ సౌకర్యం తొలగించడమే అన్నారు. కనీస వేతనం 26 వేల రూపాయలుగా నిర్ణయించాలని డిమాండ్ ను పట్టించుకోకుండా మోడీ ప్రభుత్వం నేషనల్ ఫ్లోర్ మినిమం వేజ్ ను రోజుకు 178/బి రూపాయలుగా నిర్ణయించి కార్మిక ద్రోహానికి పాల్పడింది. పచ్చి దుర్మార్గంగా వ్యవహరిస్తుందన్నారు. కావున నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జెవివి పెన్షనర్స్ అసోసియేషన్, భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ,విద్యార్థి సంఘం, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం, నాయకులు సిహెచ్ మల్లయ్య చారి , వెంకటరాజ్యం శంకర్రావు శ్రీనివాస్ కృష్ణయ్య గారు రెడ్డిగారు ఎం బాల పీరు రోజా ఇందిరా విజయ మార్వ భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిరంగి నాలా పరిసర ప్రాంతాల్లో నిర్మితమవుతున్న

# ఆశ్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

**శంషాబాద్, - జూలై 4 (నవభూమి ప్రతినిధి)** శంషాబాద్ మున్సిపల్ కేంద్రంలోని ఫిరంగినాల పరిసర ప్రాంతాల్లో అనుమతి లేకుండా నిర్మిస్తున్న నిర్మాణాలపై తగు చర్యలు తీసుకున్నారని కోరుతూ మిషన్ కాంపౌండ్, అయ్యప్ప కాలనీ బస్తీ వాసులు గురువారం నాడు సీఎం రేవంత్ రెడ్డి కార్యాలయంలో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు మా కాలనీ అనుకోని ఉన్న ఫిరంగినాల (నీటిపారుదల కాలువ) చాలా కలుషితమైన నీరు నిలబడి ఉంది. మరోవైపు అదే ప్రాంతంలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. ఈ నాళాలో తాగునీటితోపాటు డ్రైనేజీ కనెక్షన్లు మున్సిపల్ వారు ఇస్తున్నారు. బాబు మీరు చాలా కలుషితమవుతుంది. దీంతో ఎన్నో ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ఇప్పటికే ఇక్కడి బస్తీ వాసులకు తలనొప్పి, వికారం, ఊపిరితిత్తులకు ఇన్ఫెక్షన్ల సమస్య వస్తుంది. అయితే ఇదే ప్రాంతంలో ఆ అనుమతి లేకుండా ఒక ఆసుపత్రి నిర్మాణం కూడా జరుగుతుంది. ఆస్పత్రి నుండి వచ్చే మురుగునీటితో ఫిరంగి కాలువలోనే జలాలు మరింత కలుషితమయ్యే అవకాశం ఏర్పడుతుంది. బస్తీ వాసులను స్వచ్ఛమైన గాలి పీల్చుకోలేకపోతున్నాము. నాలాలో చేరిన నీరు బయటకు వెళ్లకపోవడంతో దోమలకు ఈగలకు ఆవాసంగా మారింది. దయచేసి ఈ ప్రాంతంలోని పౌరులను రక్షించడానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ బస్తీకి చెందిన సురేషిణీకురుత్, డేనియల్ తో పాటుఫిరంగినాల పరిసర ప్రాంతాల్లో నిర్మితమవుతున్న ఆశ్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి శంషాబాద్ మున్సిపల్ కేంద్రంలోని ఫిరంగినాల పరిసర ప్రాంతాల్లో అనుమతి లేకుండా నిర్మిస్తున్న నిర్మాణాలపై తగు చర్యలు తీసుకున్నారని కోరుతూ మిషన్ కాంపౌండ్, అయ్యప్ప కాలనీ బస్తీ వాసులు



To
The Honourable Chief Minister
A Ravanth Reddy Garu,
Telangana State.

2/7/202[illegible]

Respected sir,

This is to inform you that we are the residents of Shamshabad, where phirangi Nala ( Irrigation Canal) just adjacent to our colony which is polluted very badly and water is stagnant and on the other hand ilegal constructions are going on and they are giving drainage connection to this Nala running along with drinking water. Drinking water will be polluted very badly and cause more health issues. Already we are facing with severe health issues like headaches, nauses felings, lung infections which is hazardous. Now illegal hospital construction is going on and hospital sewage will cause more health issues.

Sir, we are not able to inhale fresh air instead we are inhaling mosquitoes as Nala has become the habitat for mosquitoes. I request you kindly take action to protect the citizens of this place.

Your Faithfully
Sakeshini kurut and others in the colony,
Near Mission Compound,
Shamshabad.
9676777771

Copy to Shamshabad Muncipal Commisoner
Copy to Honourable Irrigation Minister
Copy to Honourable Muncipal Administative Minister
Copy to Honourable Health Minister

గురువారం నాడు సీఎం రేవంత్ రెడ్డి కార్యాలయంలో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు మా కాలనీ అనుకోని ఉన్న ఫిరంగినాల (నీటిపారుదల కాలువ) చాలా కలుషితమైన నీరు నిలబడి ఉంది. మరోవైపు అదే ప్రాంతంలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. ఈ నాళాలో తాగునీటితోపాటు డ్రైనేజీ కనెక్షన్లు మున్సిపల్ వారు ఇస్తున్నారు. బాబు మీరు చాలా కలుషితమవుతుంది. దీంతో ఎన్నో ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ఇప్పటికే ఇక్కడి బస్తీ వాసులకు తలనొప్పి, వికారం, ఊపిరితిత్తులకు ఇన్ఫెక్షన్ల సమస్య వస్తుంది. అయితే ఇదే ప్రాంతంలో ఆ అనుమతి లేకుండా ఒక ఆసుపత్రి నిర్మాణం కూడా జరుగుతుంది. ఆస్పత్రి నుండి వచ్చే మురుగునీటితో ఫిరంగి కాలువలోనే జలాలు మరింత కలుషితమయ్యే అవకాశం ఏర్పడుతుంది. బస్తీ వాసులను స్వచ్ఛమైన గాలి పీల్చుకోలేకపోతున్నాము. నాలాలో చేరిన నీరు బయటకు వెళ్లకపోవడంతో దోమలకు ఈగలకు ఆవాసంగా మారింది. దయచేసి ఈ ప్రాంతంలోని పౌరులను రక్షించడానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ బస్తీకి చెందిన సురేషిణీకురుత్, డేనియల్ తో పాటు పలువురు సీఎంకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారుపలువురు సీఎంకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు

# ప్రధాని మోదీ చెప్పేవన్నీ అబద్ధాలే: ఖర్గే

**హైదరాబాద్, జూలై 4 (నవభూమి ప్రతినిధి)** : తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినట్లే.. కేంద్రంలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరుతుందని ఏఐసీసీ అధ్యక్షులు, ఎంపీ మల్లికార్జున్ ఖర్గే విశ్వాసం వ్యక్తం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయ సమరభేరి సభలో భాగంగా పార్టీ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ.. దేశ ప్రజలకు ప్రధాని మోదీ చెప్పేవన్నీ అబద్ధాలేనన్నారు. దేశానికి ప్రధాని మోదీ, కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా చాలా చాలా చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కానీ వాళ్లు ఈ దేశానికి, తెలంగాణ రాష్ట్రానికి చేసిందేమిటని సూటిగా ప్రశ్నించారు. నెహ్రూ, ఇందిరాగాంధీ హయాంలోనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందిందన్నారు. ఇప్పటి వరకు ప్రధాని మోదీ 42 దేశాలు తిరిగారని గుర్తు చేశారు. కానీ ప్రజలు చనిపోతున్నా.. మణిపూర్ రాష్ట్రానికి మాత్రం ఆయన వెళ్లలేదని మండిపడ్డారు. పాకిస్థాన్‌ను ఏదేదో చేస్తామని మోదీ ప్రభుత్వం ప్రకటించారన్నారు. కానీ ఎందుకు ఏం చేయలేదని మోదీ ప్రభుత్వాన్ని ఆయన నిలదీశారు. పాకిస్తాన్‌పై యుద్ధం చేయకుండా.. మిమ్మల్ని ఎవరు ఆపారంటూ సందేహం వ్యక్తం చేశారు

## తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలు వినియోగించుకోవాలి: ఎమ్మెల్యే



**రాజేంద్రనగర్, జులై 4 నవభూమి) :** తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకొని ఆర్థికంగా లబ్ధి పొందాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. శుక్రవారం రాజేంద్రనగర్ మండల కార్యాలయంలో తాసిల్దార్ రాములు ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు కార్యక్రమంలో 75 మంది కళ్యాణ లక్ష్మి, 426 షాది ముబారక్, మొత్తము 501 మందికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతుల మీద చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకొని, ఆర్థికంగా లబ్ధి పొందాలన్నారు. వివాహానికి కల్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాలు ఎంతో లబ్ధి చేకూరుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, పార్టీ నాయకులు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు సాయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి: ఎమ్మెల్యే



**రాజేంద్రనగర్, జులై 4 నవభూమి) :** తెలంగాణ ప్రభుత్వం మహిళలకు ఆర్థికంగా ఎదగడానికి ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేస్తుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. శుక్రవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని తాసిల్దార్ కార్యాలయంలో మహిళలకు ఉచితంగా 20 మందికి లబ్ధిదారులకు కుట్టు మిషన్లు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతుల మీద పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు, మైనార్టీ మహిళా శక్తి పథకం, రైతు భరోసా, క్రిస్టియన్ మహిళల సోదరీమణులకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. మహిళలు స్వయం ఉపాధి కల్పన, ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల పక్షపాతి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వంగవీటి మోహన రంగా జయంతి వేడుకలు

**జూలురుపాడు, జూలై 04 (నవభూమి ప్రతినిధి)** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు బలహీన వర్గాల ప్రతినిధి స్వర్గీయ వంగవీటి మోహన రంగా జయంతి వేడుకలు కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ చౌరస్తా లో ఏర్పాటు చేసిన కార్య క్రమంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేకు కోసి మిఠాయిలు పంచుకున్నారు.యువకులు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామి శెట్టి నాగేశ్వర రావు,రాంబాబు,బాపట్ల వెంకటేశ్వర రావు, శిరంశెట్టి రామారావు,భూపతి రావు, పెంటికల వీరబాబు తది తరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులకు ఇంటెలిజెన్స్, స్పెషల్ బ్రాంచ్) శిక్షణా తరగతులు ఏర్పాటు చేయాలి

- రాష్ట్ర వ్యాప్తంగా అక్రమంగా అరెస్ట్ చేసిన ఏఐవైఎఫ్ నేతలను విడుదల చేయాలి
- ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్




**మేడ్చల్ - జూలై 4:(నవభూమి ప్రతినిధి )** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పోలీసు యంత్రాంగంకు శిక్షణా తరగతులు ఏర్పాటు చేయాలని, నేడు రాష్ట్ర వ్యాప్తంగా ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఎటువంటి ప్రభుత్వ కార్యాలయాల ముట్టడి కార్యక్రమాలకు పిలుపునివ్వకున్నా పోలీసులు అన్ని జిల్లాల్లో ఉన్న ఏఐవైఎఫ్ నేతలను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తూ, బేషరతుగా తక్షణమే విడుదల చేయాలని అఖిల భారత యువజన సమాఖ్యఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్రలి మాట్లాడుతూ ఇటీవల కాలంలో రాష్ట్ర పోలీసులు ఆయా పార్టీ, ప్రజా సంఘాలకు సంబంధం లేకున్నా, ఎటువంటి ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలకు పిలుపునివ్వకున్నా అక్రమంగా అరెస్టులకు పాల్పడటం అప్రజాస్వామికమన్నారు. వామపక్ష కమ్యూనిస్టు పార్టీ సీపీఐ వాటి అనుబంధ ప్రజా సంఘాలు సమాజ హితాన్ని, ప్రజా వ్యతిరేక విధానాలపై కేంద్ర, రాష్ట్ర పాలకుల తీరును నిరసిస్తూ నిరంతరం పోరాటాలు, ఉద్యమాలు నిర్వహిస్తుందని, రాజీలేని పోరాటాలు చేపడుతాయన్నారు. ఏదేని కార్యక్రమాలున్నా ముందుగానే బహిరంగంగా ప్రచారం ద్వారా నిరసనలు, ముట్టడిలు చేపడుతామన్నారు. కానీ ఇవేమీ పట్టకుండా పోలీసు యంత్రాంగం,ఇంటెలిజెన్స్, కాంగ్రెస్ ప్రభుత్వం గత బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్య పోకడలనే అనుసరిస్తున్నదని ధ్వజమెత్తారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను సైతం నీరుగార్చేలా అధికారుల పోకడలు అప్రజాస్వామికన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో రాజ్యాంగం ప్రసాదించిన పోరాట హక్కులను గౌరవించాలని, అరెస్టులతో అణచివేత ధోరణిని కట్టడి చేయవచ్చనే దృక్పథంను మార్చుకోవాలని వారు డిమాండ్ చేశారు. కొద్దిమంది పోలీస్ అధికారులు రాజకీయ అవగాహన లోపంతో ఏ పార్టీ, సంఘాలు పిలుపు ఇచ్చిందో..ఎవరు ఆయా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారో. ఎవరిని అదుపులోకి తీసుకోవాలో తెలుసుకోలేని పరిస్థితుల్లో మన రాష్ట్రంలోని పోలీసు అధికారులు ఉన్నారని విమర్శించారు. కొన్ని పోలీస్ స్టేషన్లో అయితే పై నుండి ముందస్తుఅరెస్టిస్తువచ్చిందంటూ,ఒకవేళ లిస్ట్ లో పేరు లేకున్నా మా ఉన్నతాధికారులకు మేము కస్టడీలోకి తీసుకున్నామని చూపించడానికి ఒక గ్రూప్ ఫోటో చాలు అంటూ, నేతలను అడుగుతున్నారని, ఈ విధానాలన్నీ దుర్మార్గమని వారు ధ్వజమెత్తారు. ఇంటెలిజెన్స్, స్పెషల్ బ్రాంచ్ పోలీసుల అవగాహన లేమి వైఫల్యం కారణంగానే, ఈ పొరపాట్లు జరుగుతున్నాయని అందుకే రాష్ట్ర పోలీసు యంత్రాంగం శిక్షణా తరగతులను ఏర్పాటు చేసి పూర్తి స్థాయి అవగాహనను కల్పించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నె ర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర సమితి సభ్యులు మాజీద్ అలీ ఖాన్, వంశీ పాల్గొన్నారు.

## అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

- కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో అరచేతిలో వైకుంఠం చూపించగా, ప్రజలు శఠగోపం పెట్టడానికి సిద్ధమౌతున్నారు: సుదర్శన్‌రెడ్డి




**మేడ్చల్ - జూలై 4:(నవభూమి ప్రతినిధి)** ఇందిరమ్మ పేరుతో ఇళ్ల కేటాయింపులో మొండిచేయి,కొడుకు రాజీవ్ పేరుతో స్వగృహ ఇళ్ల తెగనమ్మడం రాష్ట్ర ప్రభుత్వ ఘన కార్యాలు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి.

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు అరచితిలో వైకుంఠం చూపించిన కాంగ్రెస్ పార్టీ నేడు వారి నెత్తిన శఠగోపం పెట్టడానికి సమాయత్తం అవుతుందని విమర్శించిన ఏనుగు సుదర్శన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నుండి జరిగిన అన్ని ఎన్నికల్లో అధికార పార్టీలు అయిన భారాస,కాంగ్రెస్ పార్టీలు ప్రజలకు రెండు పడకల ఇల్లు నిర్మించి ఇస్తామనే ప్రధాన హామీతో ఎన్నికల్లో గెలిచినప్పటికీ పేద మధ్యతరగతి ప్రజలకు మాత్రం మొండి చేయి చూపుతున్న చందంగానే ఉంది.రాష్ట్ర రాజధానికి పొట్ట చేతబట్టుకొని రాష్ట్ర నలుమూలల నుండి వచ్చే ప్రజలకు గూడు కల్పించాల్సిన వారికి తల్లి ఇందిరమ్మ పేరుతో ఇళ్లను కేటాయించకపోగా మరొకవైపు గతంలో కొడుకు రాజీవ్ పేరుతో నిర్మించిన స్వగృహ ఇళ్ళను అమ్మి దాదాపు నాలుగు వేల కోట్ల రూపాయలను సొమ్ము చేసుకునే దుర్మార్గపు చర్య పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం తెలంగాణ గృహ నిర్మాణ శాఖ కమిషనర్ మేడ్చల్ జిల్లాలోని ఖాళీ స్థలాల వేలం కోసం పత్రికా ప్రకటన ఇచ్చిన అంశంపై ఆయన స్పందిస్తూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తాము ఇచ్చిన ఇళ్ల నిర్మాణం కొరకు ఈ 18 నెలల కాలంలో ఖర్చు చేసిన మొత్తం కేవలం 100 కోట్ల లోపే ఉంది,మరొకవైపు 11 చోట్ల నిర్మించిన రాజీవ్ స్వగృహ ఇళ్ల అమ్మకం కొరకు మంత్రివర్గ ఉపసంఘం ఆమోదానికి అనుగుణంగా అమ్మకానికి ప్రకటనలు ఇవ్వడం ఘోరంఇళ్లను అమ్మే బదులు అర్హులైన పేదప్రజలకుకేటాయించాలని డిమాండ్ చేశారు.

## గాంధీభవన్‌లో టీపీసీసీ విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 4:** దేశంలోనే అన్ని రాష్ట్రాలకు తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తోంది కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి జనగణనలో కుల గణన చేసేలా చేయడంలో మనం విజయం సాధించాం విద్య, ఉద్యోగ, ఉపాధి కల్పనలో మనం చాలా విజయాలు సాధించాం నేను పీసీసీగా ఉన్న సమయంలో 45 లక్షల మంది క్రియాశీలక సభ్యత్వం చేసుకున్నాం యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ పార్టీ జిల్లా అధ్యక్షుల్లో చాలా మందికి మన ప్రభుత్వంలో పదవులు వరించాయి పార్టీ పదవులను క్యాజువల్ గా తీసుకోవద్దు పార్టీ పదవులతోనే మీకు గుర్తింపు, గౌరవం రాజకీయాల్లో మీ ఎదుగుదలకు ఇది ఉపయోగపడుతుంది రాబోయే రోజుల్లో అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లు పెరగబోతున్నాయి రాబోయే రోజుల్లో నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషను, జమిలి ఎన్నికలు ప్రభావితం చేయబోతున్నాయి నూతన నాయకత్వానికి 2029 ఎన్నికలు వేదిక కావాలి మీరు నాయకులుగా ఎదగాలంటే ఇప్పటి నుంచే కష్టపడాలి గ్రామాలకు వెళ్లి క్షేత్ర స్థాయిలో పర్యటించి సమన్వయంతో పనిచేయాలి మన ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలి మనందరం కలిసికట్టుగా ఈరోజు నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకుని కష్టపడి మళ్లీ రెండోసారి కాంగ్రెస్ ని అధికారంలోకి తీసుకురావాలి రాష్ట్రంలో వచ్చే పదేళ్లు కాంగ్రెస్ దే అధికారం సుదీర్ఘ కాలం ప్రజా ప్రతినిధిగా ఎన్నికైన అరుదైన ఘనత మల్లికార్జున ఖర్గేది వారిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలి పార్టీ పదవితోనే అందరికీ గౌరవం, గుర్తింపు